# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న




ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

**99592 92159**



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక


TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 157 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 28 - నవంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## ఇండోనేషియాలో మరోసారి భారీ భూకంపం..


- ఇండోనేషియాలో 6.3 తీవ్రతతో భారీ భూకంపం
- సుమత్రా దీవిలోని ఏస్ ప్రావిన్స్‌లో భూప్రకంపనలు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులో కంపించిన భూమి
- సునామీ ముప్పు లేదని స్పష్టం చేసిన అధికారులు



ఇండోనేషియాలో ఈ ఉదయం భారీ భూకంపం సంభవించింది. సుమత్రా దీవిలోని ఏస్ ప్రావిన్స్ సమీపంలో భూమి తీవ్రంగా కంపించినట్లు ఇండోనేషియా వాతావరణ, క్లైమాటాలజీ, జియోఫిజిక్స్ ఏజెన్సీ (బీఎంకేజీ) వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైనట్లు అధికారులు ధ్రువీకరించారు. మిగతా..2లో

## బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను...

- శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన
- తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక
- ప్రధాన పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ..
- మత్స్యకారులు అప్రమత్తం



ఢిల్లి : నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. మిగతా..2లో

## మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు



- మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు
- భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు
- రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

అమరావతి : మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా మిగతా..2లో

## స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను...

# ఎవరినీ చేయనివ్వను

### రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని టీటీడీకి సీఎం ఆదేశం

- అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన
- రూ.260 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి ప్రణాళిక
- రాజధానికి భూములిచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు
- గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి ఆటంకాలు కలిగాయని వ్యాఖ్య



మిగతాది 2లో

అమరావతి : రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో



అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## మీరా రైతుల పక్షాన మాట్లాడేది.. వైసీపీపై నాదెండ్ల సీరియస్



- రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్ధపు కథనాలు పత్రికలలో రాస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.
- కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

విజయవాడ, నవంబర్ 27: రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మిగతా..2లో

## ప్రపంచానికే ఆదర్శం మన యువత..

# వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

ఢిల్లి: భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ



యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. మిగతా..2లో

## కోర్టుల వద్ద మంత్రదండం లేదు, సమస్యల మూలాలను గుర్తించాలి

### ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు



- ఢిల్లీ కాలుష్యంపై అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు
- కాలుష్యానికి అసలు కారణాన్ని గుర్తించాలి- అప్పుడే దాన్ని నిర్మూలించడం సాధ్యమవుతుంది

ఢిల్లి : దేశ రాజధాని ఢిల్లీ- ఎన్‌సీఆర్‌లో పెరుగుతున్న వాయు కాలుష్యం సమస్యపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వాయు కాలుష్యం సమస్య ఢిల్లీలో నివసిస్తున్న మిగతా..2లో

## ఇండియా కూటమిలో భారీ చీలిక

# విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను

### 9 మంత్రి పదవులు వాళ్లకేనా? స్కెచ్ ఏంటి?

- జనవరి 14 తర్వాత బిహార్‌లో మంత్రివర్గ విస్తరణ
- ఖాళీగా ఉన్న 9 మంత్రి పదవులు విపక్ష ఎమ్మెల్యేలకే అంటూ ప్రచారం
- జేడీయూను అతిపెద్ద పార్టీగా మార్చుకునేందుకు సీఎం నీతీశ్ స్కెచ్

ఢిల్లి: బిహార్‌లోని విపక్ష ఇండియా (మహాగఠ్?బంధన్?) కూటమిలో భారీ చీలిక ఏర్పడబోతోందనే కోణంలో ఇప్పుడు వాడివేడి చర్చలు జరుగుతున్నాయి. కొన్ని విపక్ష పార్టీలు లేదా కొందరు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అధికార ఎన్‌డీఏ కూటమిలో చేరేందుకు రెడీ అవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ



ఆలోచన ఉన్న వారిని ఆకర్షించే స్కెచ్‌ను సీఎం నీతీశ్ రెడీ చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అటువంటి వారి కోసమే 9 మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో మహా కూటమిలోని ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) అధినేత, ఎమ్మెల్యే ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. తమ డిమాండ్లకు నీతీశ్ అంగీకరిస్తే, ఎన్‌డీఏతో కలిసి నడిచేందుకు మిగతా..2లో

## కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు



- ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది.
- కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు.

హైదరాబాద్: నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలనేది తమ ప్రణాళిక అని మిగతా..2లో

## రిజర్వేషన్లపై కేటీఆర్ కామెంట్స్..

# సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

- బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యలు చేశారు.
- బీసీల రిజర్వేషన్లను తగ్గించిందే బీఆర్ఎస్ అంటూ మండిపడ్డారు.




హైదరాబాద్, నవంబర్ 27: స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను 17 శాతానికి తగ్గించిందన్న కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు.

## రిజర్వేషన్ల వివాదం..

### పంచాయతీ ఎన్నికపై స్టే విధించిన హైకోర్టు

- తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హడావుడి మొదలైంది.
- పంచాయతీ పరిధిలో 300 బీసీ, 248 ఎస్సీ, 20 ఓసీ, ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉన్నారు.
- ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీ సామాజిక వర్గానికి నాలుగు పదవులు దక్కడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం

హైదరాబాద్: తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హడావుడి మొదలైంది. ఫస్ట్ పేజ్ పోలింగ్?కు సంబంధించి నోటిఫికేషన్ రిలీజ్ కాగా ఇవాళ్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే కొన్ని చోట్ల బీసీ రిజర్వేషన్ల తో పాటు స్థానిక పరిస్థితులకు భిన్నంగా అసంబద్ధంగా రిజర్వేషన్ల కేటాయింపులు ఉన్నాయనే ఆరోపణలు ఆయా జిల్లాల్లో వినిపిస్తోంది. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా మహమూద్?పట్నం పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. పంచాయతీ పరిధిలో 300 బీసీ, 248 ఎస్సీ, 20 ఓసీ, ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉన్నారు. అయితే ఇటీవల ప్రకటించిన పంచాయతీ




రిజర్వేషన్లలో సర్పంచ్ పదవి ఎస్టీ జనరల్?కు కేటాయించారు. మూడు వార్డు స్థానాలు కూడా అదే సామాజిక వర్గానికి కేటాయించారు. దీంతో కేవలం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీ సామాజిక వర్గానికి నాలుగు పదవులు దక్కడంపై మిగతా..2లో

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
శుక్రవారం- 28 - నవంబర్- 2025

మొదటి పేజీ తరువాయి

# మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. 2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో 'దిట్వా' తుపాను... '

ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుకు 'దిట్వా' అని నామకరణం చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ సభ్య దేశాల జాబితా ప్రకారం యెమెన్ దేశం ఈ పేరును సూచించింది. యెమెన్‌కు చెందిన సోకోత్రా ద్వీపంలో 'దిట్వా లగూన్' అనే పేరుతో ఒక చాలా ప్రసిద్ధమైన, అందమైన ఉప్పునీటి సరస్సు ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశం పేరునే, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుకు పెట్టారు. ప్రస్తుతం సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వ్యవస్థ మరింత బలపడి తీరం వైపు కదులుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ తుపాను వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరప్రాంతాన్ని దాటి, శనివారం నాటికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరితో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వైపునకు చేరుకుంటుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సన్నద్ధమైంది. చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, గురువారం దక్షిణ తమిళనాడు, డెల్టా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా డెల్టా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం నాడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం నాటికి ఈ వాతావరణ వ్యవస్థ తీరం వెంబడి ఉత్తరం వైపు కదులుతున్న కొద్దీ, ఉత్తర తమిళనాడు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదవుతాయని అధికారులు వివరించారు.

## ప్రపంచానికే ఆదర్శం మన యువత..

# వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్ల వివాదం.. పంచాయతీ ఎన్నికపై స్టే విధించిన హైకోర్టు

స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?పై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు.. కేవలం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు.. ఒక సర్పంచ్, మూడు వార్డులు ఎలా రిజర్వ్ చేశారని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఒకే వార్డులో ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉంటే.. మిగతా రెండు వార్డు సభ్యులను ఎలా ఎంపిక చేస్తారన్న హైకోర్టు ప్రశ్నిస్తూ ఇక్కడ ఎలక్షన్ పై స్టే విధించింది.

## రిజర్వేషన్లపై కేటీఆర్ కామెంట్స్..

# సీతక్క స్ట్రాంగ్ కౌంటర్

2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. అబద్ధాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. జంతర్ మంతర్‌లో స్వయంగా సీఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బీజేపీ బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం సీట్లు బీఆర్ఎస్ ఇస్తుందా లేదా చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

## ఇండోనేషియాలో

# మరోసారి భారీ భూకంపం..

భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూప్రకంపనల ప్రభావంతో ఏస్ ప్రావిన్స్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు తీవ్రంగా కంపించాయి. దీంతో ఇళ్లలో ఉన్న ప్రజలు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. అయితే, ఈ భూకంపం వల్ల సునామీ ముప్పు ఏమీ లేదని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. పసిఫిక్ మహాసముద్రంలోని 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఇండోనేషియా ఉండటం వల్ల ఇక్కడ తరచూ భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవిస్తుంటాయి.

## కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై

# అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిల్ట్ పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని.. దాన్ని సంక్షేమ, అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని వివరించారు. " ఏం చేసినా ప్రభుత్వాన్ని తప్పుపట్టాలనే ధోరణి ప్రతిపక్ష నేతల్లో కనిపిస్తోంది. కొత్తగా చేపట్టే థర్మల్ విద్యుత్ ప్లాంట్లపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. విభజన చట్టం ప్రకారం నిర్మించాల్సిన విద్యుత్ ప్లాంట్ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. భద్రాద్రి విద్యుత్ ప్లాంట్ నిర్మాణాన్ని కాలం చెల్లిన పద్ధతిలో గత ప్రభుత్వం చేపట్టింది. సబ్ క్రిటికల్ పద్ధతి వల్ల ఆర్థికంగా, పర్యావరణం పరంగా తీవ్రమైన నష్టం. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి. యాదాద్రి పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి కూడా భారంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి చేసిన విద్యుత్ కొనుగోళ్లలోనూ అవకతవకలు జరిగాయి. ఇంకా మంజూరు చేయని, నిర్మాణం జరగని విద్యుత్ ప్లాంట్‌లో అవినీతి ఎలా జరుగుతుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం వెనుక.. దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందని భారత రాష్ట్రసమితి నేతలు ఆరోపిస్తున్న సంగతి

# స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను... ఎవరినీ చేయనివ్వను

మొదటి పేజీ తరువాయి

రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు, అర్చకులు-సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ దైవం వేంకటేశ్వరుని



ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు. "దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు తెలిపారు. "మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను" అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# మీరా రైతుల పక్షాన మాట్లాడేది.. వైసీపీపై నాదెండ్ల సీరియస్

మొదటి పేజీ తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ఫైర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు. 75 కిలోల బస్తాకు 1792 రూపాయల మద్దతు ధర తాము ఇస్తామని ప్రకటించారు. 30 వ తేదీ వరకు ఏపీలో వర్షాలు లేవని.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయన్నారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దళారులు చేసే మోసాలు నమ్మవద్దని.. వారిని తరిమికొట్టాలని రైతులను కోరారు. 24 వేల ట్రక్స్.. ధాన్యం తరలింపుకు జీపీయస్‌తో సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాల నుంచి కౌలు రైతులను ఆదుకునేందుకు టార్పాల్స్‌ను కూడా పూర్తిగా సిద్ధంగా



ఉంచామని చెప్పారు. అబద్ధాలు నమ్మి.. తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. సివిల్ సప్లయిస్ శాఖ రైతుల కోసం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మరోసారి పర్యటించి రైతులకు భరోసా ఇస్తామని మంత్రి తెలిపారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్ధపు కథనాలు పత్రికలలో రాస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రాప్ నమోదు మేరకు ఆ పొలంలో వచ్చే దిగుబడిని పూర్తిగా కొనేందుకు తాము రెడీ ఉన్నట్లు వెల్లడించారు. ఫైన్ క్వాలిటీ రైస్‌కు ప్రాధాన్యత ఇచ్చి.. మధ్యాహ్న భోజన పథకానికి వాడుతున్నామన్నారు. ఆ పంట ఎక్కడ ఉన్నా.. ప్రతి బస్తా కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే బుద్ధి చెప్పాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# ఇండియా కూటమిలో భారీ చీలిక? విపక్ష ఎమ్మెల్యేలపై నీతీశ్ కన్ను

మొదటి పేజీ తరువాయి

రెడీ అని ఆయన స్పష్టం చేశారు. ఐపీ గుప్తా చేసిన సంచలన వ్యాఖ్యలు, ఈ వ్యవహారంపై రాజకీయ పరిశీలకుల విశ్లేషణతో కథనమిది.

### భర్తీ చేయని 9 మంత్రి పదవులు అందుకోసమేనా?

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. వీటిలో 202 స్థానాలను అధికార ఎన్‌డీఏ కూటమి గెల్చుకుంది. 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. సీఎం నీతీశ్‌కు చెందిన జేడీయూ 85 సీట్లతో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎంను కలుపుకొని గరిష్ఠంగా 36 మంది మంత్రులు ఉండొచ్చు. కానీ ఇప్పటివరకు 26 మందినే మంత్రులుగా నియమించారు. సీఎంను కలుపుకుంటే ఈ సంఖ్య 27కు చేరింది. అంటే మరో 9 మందిని మంత్రులుగా చేయొచ్చు. ఖాళీగా ఉన్న ఈ మంత్రి పదవుల్లో 6 జేడీయూ కోటాకు చెందినవే కావడం గమనార్హం. సీఎం నీతీశ్ వ్యూహాత్మకంగానే ఈ మంత్రి పదవులను భర్తీ చేయకుండా వదిలేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. భవిష్యత్తులో విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకొని వారికి మంత్రి పదవులను కట్టబెట్టే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గతంలోనూ సీఎం నీతీశ్ ఇలా చేశారని గుర్తు చేస్తున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత బీఎస్పీ ఏకైక ఎమ్మెల్యే జామా ఖాన్, ఎల్‌జేపీ ఏకైక ఎమ్మెల్యేలను జేడీయూలో నీతీశ్ చేర్చుకున్నారు. ఆనాడు జామా ఖాన్‌కు మంత్రి పదవి ఇచ్చారు. 2024లో రాష్ట్ర ప్రభుత్వం విశ్వాస పరీక్షలో నెగ్గాల్సిన అవసరం వచ్చినప్పుడు, ఆర్‌జేడీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను జేడీయూలో చేర్చుకున్న ట్రాక్ రికార్డు కూడా నీతీశ్‌కు ఉందని రాజకీయ పరిశీలకులు ప్రియరంజన్ భారతి చెప్పారు. ఒకవేళ ఈసారి విపక్ష పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే అవకాశం లభించకుంటే, అలాంటి వారు చీలికవర్గంగా ఏర్పడేలా నీతీశ్ ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

### జనవరి 14 తర్వాత జరగబోయేది అదేనా ?

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ(ఐఐపీ) విపక్ష మహా కూటమి వైపు నిలిచింది. ఆ పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఇంద్రజిత్ ప్రసాద్ గుప్తా. ఈయన్ని అందరూ ఐపీ గుప్తా అని పిలుస్తారు. ఐఐపీ పార్టీ వ్యవస్థాపకుడు ఆయనే. ఈ ఎన్నికల్లో మూడు స్థానాల్లో ఐఐపీ పార్టీ పోటీ చేసింది. సహర్సా స్థానం నుంచి ఐపీ గుప్తా గెలుపొందారు. విపక్ష మహా కూటమిలో ఎక్కువ సక్సెస్ రేటు కలిగిన



పార్టీగా ఐఐపీ నిలిచింది. 2020లో బీఎస్పీ ఏకైక ఎమ్మెల్యేను, ఎల్‌జేపీ ఏకైక ఎమ్మెల్యేను జేడీయూలో చేర్చుకున్న చరిత్ర సీఎం నీతీశ్‌కు ఉంది. ఈసారి ఏకైక ఎమ్మెల్యే కలిగిన ఐఐపీపైనా నీతీశ్ కన్నేశారని పరిశీలకులు అంటున్నారు. జనవరి 14 తర్వాత మంత్రివర్గాన్ని విస్తరిస్తామని జేడీయూ శాసనసభా పక్ష సమావేశంలో నీతీశ్ ప్రకటించారు. అంటే అప్పటికల్లా మహా కూటమి నుంచి ఎన్‌డీఏ కూటమిలోకి ఔత్సాహిక ఎమ్మెల్యేల చేరిక ప్రక్రియను పూర్తి చేసే ఛాన్స్ ఉంది. ఐఐపీ పార్టీ అధినేత ఐపీ గుప్తా సీఎం నీతీశ్‌తో కలిసి నడిచేందుకు సిద్ధం అంటున్నారు. అయితే తమ డిమాండ్లను నెరవేర్చాలనే షరతు పెడుతున్నారు. ఈనేపథ్యంలో ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ మాట్లాడింది. రాజకీయ భవిష్యత్, ఈ ఎన్నికల ఫలితాలతో ముడిపడిన కీలక అంశాలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకుంది.

ఐపీ గుప్తాతో ఈటీవీ భారత్ చిట్‌చాట్

మహా కూటమి భారీ ఓటమికి కారణం ఏమిటి?

ఐపీ గుప్తా : మహా కూటమి ఓటమికి అనేక కారణాలు ఉండొచ్చు. దీన్ని అందరూ క్షుణ్నంగా సమీక్షించుకోవాలి.అందరితో మాట్లాడితేనే నిజమైన కారణం తెలుస్తుంది.

మహా కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ జరగలేదని అనిపిస్తోందా ?

ఐపీ గుప్తా : నేను పాన్ (తంతి-తత్వ) సామాజిక వర్గీయుడిని. మా వర్గం ఈబీసీ జాబితాలో ఉంది. మా వర్గం ప్రజలు మహా కూటమికి, ఆర్‌జేడీకి ఓట్లు వేశారు. కానీ కొన్ని మిత్రపక్షాల ఓట్లు, కూటమిలోని ఇతర పార్టీలకు కచ్చితంగా బదిలీ కాలేదు. నేను ఈవిషయంలో ఎవరి పేరునూ చెప్పలేను.

ముఖేశ్ సాహ్నీ గురించేనా మీరు చెబుతున్నది ?

ఐపీ గుప్తా : నేను ఎవరి పేరునూ ఎత్తదల్చుకోలేదు. కానీ కూటమిలోని పార్టీల మధ్య ఓట్ల బదిలీ సరిగ్గా జరగలేదని స్పష్టంగా తెలుస్తోంది.

మహా కూటమిలోని అంతర్గత కలహాలు ప్రజల్లోకి తప్పుడు సందేశాన్ని పంపాయా?

ఐపీ గుప్తా : ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), ఓట్ల చోరీపై మహా కూటమి పెద్ద ఉద్యమం చేసింది. కానీ ఎన్నికలపై దాని ప్రభావం ఏమీ కనిపించలేదు. ఈ విషయాలను ప్రజల దాకా చేరవేయలేకపోయాం.

ఓట్ల చోరీ జరిగిందని మీరు కూడా అనుకుంటున్నారా?

ఐపీ గుప్తా : నేనొక ఇంజినీర్‌ను. రుజువు ఉంటే తప్ప దేని గురించీ మాట్లాడను. అయితే, చాలా మంది అభ్యర్థులు ఓట్లు పొందిన విధానం అనుమానాస్పదంగా కనిపిస్తోంది.

తేజస్వీ యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించడంలో బాగా ఆలస్యం జరిగిందా ?

ఐపీ గుప్తా : బాగా లేటుగా తేజస్విని సీఎం అభ్యర్థిగా ప్రకటించారు. ఈ ఆలస్యం ప్రజల్లోకి ప్రతికూల సందేశాన్ని పంపింది.

ఈ ఎన్నికల ఫలితాన్ని బాగా ప్రభావితం చేసిన అంశమేది ?

ఐపీ గుప్తా : మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10,000 చొప్పున జమ చేయడం అనేది ఈ ఎన్నికల ఫలితంపై పెద్ద ప్రభావాన్ని చూపించింది. ఇదే అంశం ఎన్‌డీఏకు కలిసొచ్చింది. మహా కూటమికి 160 సీట్లు వస్తాయని అనుకున్నాం. కానీ అలా జరగలేదు.

మీ భవిష్యత్ వ్యూహం ఏమిటి ? నీతీశ్ నుంచి ఆఫర్ వస్తే ఏం చేస్తారు ?

ఐపీ గుప్తా : మేం మా సామాజిక వర్గం కోసం పోరాడుతూనే ఉంటాం. వారికి రిజర్వేషన్ లభించే దాకా నా ఉద్యమం కొనసాగుతుంది. మా వర్గం ప్రజలకు రిజర్వేషన్లను పొందేందుకే ఐఐపీ పార్టీని ఏర్పాటు చేశాం. మాకు పదవులు ముఖ్యం కానే కాదు. పాన్ వర్గం ప్రజలకు రిజర్వేషన్ల అంశంపై మా డిమాండ్లకు అంగీకరించేందుకు సిద్ధమైతే సీఎం నీతీశ్‌తోనూ కలిసి నడుస్తాం.

జేడీయూను అతిపెద్ద పార్టీగా చేసేందుకు స్కెచ్

"బిహార్‌లో అతిపెద్ద రాజకీయ పార్టీగా జేడీయూ అవతరించలేదనే ఆవేదన సీఎం నీతీశ్‌కు ఉంది. ఈ లోటును పూడ్చుకునే క్రమంలో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను జేడీయూలోకి చేర్చుకునే ఛాన్స్ ఉంది. జనవరి 14 తర్వాత మంత్రివర్గ విస్తరణ వేళ ఇలాంటి పరిణామాలు జరగొచ్చు. అధికార పార్టీలో ఉండాలని కోరుకునే విపక్ష ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. అలాంటి వారిపై నీతీశ్ ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది" అని రాజకీయ పరిశీలకులు సునీల్ పాండే తెలిపారు.

నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు ఎన్‌డీఏలోకి!


"విపక్ష మహా కూటమిలోని ఎమ్మెల్యేలు తమ రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. ఎందుకంటే ప్రజలు అభివృద్ధి కోసం ఓట్లు వేశారు. నియోజకవర్గాలను అభివృద్ధి చేయకపోతే, ప్రజలు ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తారు. అధికార పార్టీలతో ఉంటేనే నియోజకవర్గాలను అభివృద్ధి చేయొచ్చు. ఇందుకోసం విపక్ష ఎమ్మెల్యేలు ఎన్‌డీఏ కూటమి వైపు రావొచ్చు" అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ రంజన్ పటేల్ తెలిపారు.

# కోర్టుల వద్ద మంత్రదండం లేదు, సమస్యల మూలాలను గుర్తించాలి- ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరిని వేధిస్తున్న అంశమని ధర్మాసనం పేర్కొంది. దిల్లీలో కాలుష్య దుస్థితి నేపథ్యంలో ఈ అంశంపై తక్షణమే విచారణ జరపాలని సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తమ వద్ద 'మంత్రదండం' లేదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. దిల్లీలో వాయు కాలుష్యం పెరగడానికి గల మూలాలను మొదటగా గుర్తించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆ తర్వాతే పరిష్కారాలను కనుగొనగలమని అభిప్రాయపడ్డారు. " కాలుష్యం అంశాన్ని విచారణకు స్వీకరిస్తాం. అయితే, దీనికి త్వరగా పరిష్కారాలు కనుగొనడానికి మా వద్ద మంత్రదండం లేదు. సమస్యలను గుర్తించి వాటికి అవసరమైన పరిష్కాలను కనుక్కోవాలి. ఈ సమస్యకు గల అన్ని కారణాలను గుర్తించాలి. కాలుష్యం సమస్యకు ఒక కారణం ఉండదు. బహుశా ప్రజలు ఒకే కారణం ఉండవచ్చని భావించవచ్చు. కానీ, కాలుష్యానికి అనేక కారణాలు దోహదం చేస్తాయి. ప్రతి కారణానికి పరిష్కారాలను శాస్త్రవేత్తలు మాత్రమే కనుక్కోగలరు. ప్రభుత్వం ఏదైనా పరిష్కారంతో ముందుకు వచ్చి ఉంటుందని మేము ఆశిస్తున్నాం. కాలుష్యంపై మేము సైతం నిరంతరం పర్యవేక్షణ చేపడుతాం. సోమవారం ఈ అంశంపై విచారణ చేపడుతాం"

**- భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్**



### పంట వ్యర్థాలను తగలబెట్టడం అరికట్టాలి!

అంతకుముందు జస్టిస్ బీఆర్? గవాయ్ సీజేఐగా ఉన్నప్పుడు ఆయనతో కూడిన ధర్మాసనం వాయు కాలుష్య సమస్యపై విచారణ చేపట్టింది. రాజధాని పరిసర ప్రాంతాలను ఉద్దేశించి ప్రస్తావించింది. పంజాబ్?, హరియాణా, రాజస్థాన్ ప్రభుత్వాలు కాలుష్యాన్ని తగ్గించడానికి నివారణ చర్యలు చేపట్టాలని, క్రమం తప్పకుండా సమీక్ష?లు నిర్వహించాలని ఆదేశించింది. ఈ విషయాలను కోర్టులు కూడా తప్పకుండా పర్యవేక్షించాలని పేర్కొంది. కాలుష్యాన్ని అరికట్టడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు సూచించింది. శీతాకాలంలో ఉత్తరాది రాష్ట్రాల్లో గాలి నాణ్యతను మరింత దిగజార్చే కారకాల్లో ఒకటైన పంట వ్యర్థాలు తగలబెట్టడం అరికట్టాలని తెలిపింది. అయితే ఈ విషయంపై పంజాబ్?, హరియాణాల నుంచి నివేదికలను కూడా అప్పట్లో న్యాయస్థానం కోరింది. మరోవైపు వాయు కాలుష్య సమస్యపై శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధమైన, పౌర ఆధారిత హరిత వ్యూహాన్ని రూపొందించాలని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ దిల్లీ-ఎన్‌సీఆర్‌లోని రాష్ట్రాలను ఆదేశించారు. దిల్లీ, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ అటవీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. పచ్చదనం పెంపు విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అటవీ భూమి, రక్షిత ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాలు, చిత్తడి నేలలు, క్షీణించిన అడవులు, నర్సరీల వంటి వాటిని పరిగణించాలని ఆదేశించారు.

# సంపాదకీయం

## రేపటి భారత్‌కు ఒక భావయోధుని బాట

ఇరవయో శతాబ్ది నవంబర్ 19, 2025న ముగిసింది. సోషలిస్టు భావజాలానికి చిరిగిపోయిన జెండా చిహ్నం లాంటి సచ్చిదానంద్ సిన్హా ఆ రోజున కన్నుమూశారు. ఆయన మరణం ఇరవయో శతాబ్దికి ముగింపు అని నేను సునిశ్చితంగా విశ్వసిస్తున్నాను. అవును, ఒక శకం ముగిసింది. పట్టభద్రుడు కూడా కాని సచ్చిదా జీ మేధా దిగ్గజంగా ప్రభవించారు. మానవుడు నిర్మించిన, నిర్మిస్తోన్న సమస్త చరిత్రను సాధికారంగా వివరించగల వివేకశీలి, అంతఃప్రేరణతో ఒక సమున్నత లక్ష్య సాధనకు అంకితమైన ఆలోచనాశీలి సచ్చిదా జీ. తాను విశ్వసించిన భావజాలానికి విశేష గౌరవాన్ని సమకూర్చి, ప్రజామోదాన్ని సాధించిన సోషలిస్టు ఆలోచనా యోధుడు సచ్చిదానంద్ సిన్హా. ఆయన నిష్క్రమణతో సోషలిస్టు భావజాల సంప్రదాయం కాలంలోకి జారిపోయింది. నాకు తెలిసిన సోషలిస్టు భావజాల ప్రాభవం అంతరించింది. సచ్చిదానంద్ సిన్హా లాంటి ఆలోచనా యోధుడి మరణాన్ని మేధా ప్రపంచం పట్టించుకోకపోవడం ఈ కాలం లక్షణమేమో?! విద్యా ప్రపంచంలో ఇప్పుడు ప్రభావశీలురుగా ఉన్నవారెవరూ బహుశా, సచ్చిదా జీ గురించి విని ఉండకపోవచ్చు. ఇక మీడియా ప్రతినిధులు కూడా అందుకు భిన్నమైనవారు కాదు. పట్నా నుంచి వెలువడే హిందీ దినపత్రిక 'ప్రభాత్ ఖబర్', న్యూఢిల్లీ నుంచి వెలువడే 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో మాత్రమే ఆయన మరణ వార్త వచ్చింది. సమాజం బాగు కోసం శ్రమించిన కొంతమంది ఆలోచనాపరులను విస్మృతులను చేసిన కారణాలు సచ్చిదా జీ విషయంలో వర్తించవు. చాలా మంది క్రియాశీలురు అయిన ఆలోచనాపరుల వలే కాకుండా సచ్చిదా జీ విస్తృతంగా రచనా వ్యాసంగం చేశారు. ఆరు దశాబ్దాల ప్రజా జీవితంలో ఆయన రెండు డజన్లకు పైగా పుస్తకాలు, వందలాది వ్యాసాలు రాశారు. చాలా మంది సోషలిస్టుల వలే సచ్చిదా జీ కూడా ఆంగ్ల భాషను వ్యతిరేకించలేదు. తన రచనా వ్యాసంగం తొలి కాలంలో చాలా పుస్తకాలు, వ్యాసాలు ఇంగ్లీష్‌లోనే రాశారు. 'సోషలిజం అండ్ పవర్', 'ది ఇంటర్నల్ కాలనీ', 'ది బిటర్ హార్వెస్ట్', 'ది క్యాస్ట్ సిస్టమ్' 'కేయాస్ అండ్ క్రియేషన్' మొదలైన ఆయన ఆంగ్ల రచనలు భారతీయ సోషలిస్టు భావ జగత్తులో సుప్రసిద్ధమైనవి. ఆయన ప్రతి పుస్తకమూ సంబంధిత అంశాన్ని లోతుగా పరిశోధించి, స్థిరపడిన నమ్మకాలను నిశితంగా ప్రశ్నించింది. కొత్త ఆలోచనలను ప్రేరేపించింది. ఎనిమిది సంపుటాల 'సచ్చిదానంద్ సిన్హా రచనావళి' పేరిట ఆయన రచనలు ఇప్పుడు మనకు అందుబాటులో ఉన్నాయి. ఆయన మౌలిక చింతకుడు. అసంపూర్ణంగా మిగిలిపోయిన మార్క్స్ 'పెట్టుబడి' గ్రంథం నాల్గవ భాగం గురించి 1950ల్లోనే సచ్చిదా జీ చాలా నిశితంగా, విపులంగా రాశారు. సమాజ భావి పునర్నిర్మాణానికి ఒక ప్రణాళికను ఆయన వెలయించారు. సౌందర్యశాస్త్రంలో కొత్త భావాలను ప్రతిపాదించారు. ఆయన వలే విస్తృతంగా వివిధ అంశాలపై రాసిన వ్యక్తి మరెవరైనా విద్యా ప్రపంచంలో ప్రముఖుడుగా వెలుగొందేవారు. అయితే సచ్చిదా జీకి అటువంటి ప్రఖ్యాతి లభించలేదు. ఆ అనామకత్వానికి పాక్షిక కారణం ఆయన అసాధారణ జీవనయానమే. బిహార్‌లో స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో సచ్చిదా జీ జన్మించారు. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో ఆయన రాజకీయ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఆ క్రియాశీలత ఆయన్ను సోషలిస్టు ఉద్యమంలోకి తీసుకువెళ్లింది. ఫలితంగా ఆయన తన కళాశాల విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పవలసి వచ్చింది. బీఎస్సీ మొదటి సంవత్సరంలోనే ఆయన తన చదువును నిలిపివేశారు. ఇప్పుడు జార?ండ్ రాష్ట్రంగా ఉన్న ప్రాంతాలలోని గని కార్మికుల మధ్య పనిచేయాలని సోషలిస్టు పార్టీ సచ్చిదా జీని ఆదేశించింది. అక్కడ ఆయన కార్యదక్షతను గమనించిన పార్టీ నాయకత్వం ముంబైలో రైల్వే, ఓడరేవు కార్మికులను సంఘటితం చేసే బాధ్యతను అప్పగించింది (బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో సొంత తాతయ్య మంత్రిగా ఉండగా సచ్చిదానంద్ సిన్హా ముంబైలో రైల్వే కార్మికుడుగా ఉన్నారు). ప్రథమ సార్వత్రిక ఎన్నికల (1952)లో ముంబైలో డాక్టర్ అంబేడ్కర్ తరఫున ఎన్నికల ప్రచారంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. ముంబైలో ఆయన రాజకీయ విద్యాభ్యాసం పరిపూర్ణమయింది. పార్టీ కార్యాలయంలోని గ్రంథాలయాన్ని అందుకు ఆయన పూర్తిగా వినియోగించుకున్నారు. సాయంకాలం అధ్యయన శిబిరాలలో పాల్గొనేవారు. ఫ్రెంచ్, జర్మన్ భాషలను కూడా నేర్చుకున్నారు. సచ్చిదా జీ తొలి వ్యాసాలలోని మేధా నైశిత్యాన్ని గమనించిన రామ్‌మనోహర్ లోహియా తన మ్యాగజైన్ 'మ్యాన్ కైండ్' సంపాదకవర్గంలో చేరాలని సచ్చిదా జీని ఆహ్వానించారు.

## విత్తనాలు మనవి... పెత్తనం మరొకరిదా!?



ఆహార పంటలు, ఇతర వ్యవసాయ వంగడాల జన్యు వనరులను రైతులకు అందించడానికి ఉద్దేశించిన అంతర్జాతీయ ఒప్పందం 2004 నుంచి అమలులోకి వచ్చింది. ఐరాస ఆధ్వర్యంలో కుదిరిన ఈ ఒప్పందం అమలు తీరుపై 11వ సమీక్షా సమావేశం పెరూ రాజధాని లిమాలో నవంబరు 24 నుంచి 29వ తేదీ వరకు జరుగుతోంది. ఈ విత్తన ఒడంబడికకు మార్పుచేర్పులు చేసే విషయమై పెరూ సమావేశంలో చర్చలు సాగుతున్నాయి. ఒప్పందానికి ఏ సవరణలు జరిగినా, అవి విత్తనాలపై భారత్‌కు ఉన్న అదుపును, రైతుల హక్కులను, ఆహార భద్రతను సవాలు చేసే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతటా 64 ఆహార పంటలు విత్తన ఒప్పంద పరిధిలో ఉన్నాయి. వాటిని బహుళ పక్ష వ్యవస్థ లేదా ఉమ్మడి నిధిలో భాగంగా పరిగణిస్తున్నారు. ఇందులో భాగస్వాములైన దేశాలు తమ విత్తనాలను పరస్పరం పంచుకుంటాయి. ఈ నిధిని దాదాపు అన్ని పంటలకూ విస్తరించాలని పెరూ సభలో సన్నాహాలు జరుగుతున్నాయి. అంటే భారత దేశంలో పండే పంటలన్నింటి విత్తనాల జన్యుసమాచారం అంతర్జాతీయ ఉమ్మడి నిధికి ధారాదత్తం చేయాల్సి వస్తుందన్నమాట. ఇదేదో ఇచ్చిపుచ్చుకోవడంగా కనిపించవచ్చు కానీ, వాస్తవంలో ఏదైనా దేశం ఒకసారి ఒప్పందంపై సంతకం చేసిందీ అంటే, ఇక తనకంటూ ఏ ఒక్క పంటనూ అట్టిపెట్టుకోకూడదు. భారత్ కనుక సంతకం చేస్తే రేపు ఎప్పుడైనా ఫలానా పంటల జన్యు సమాచారాన్నీ, విత్తనాలను ఇతరులతో పంచుకోబోమని చెప్పే వీలు ఉండదన్నమాట!

### సార్వభౌమ హక్కులకు భంగం

విత్తనాలకు సంబంధించి భారతదేశానికి సొంత చట్టాలున్నాయి. 2001నాటి మొక్కల రకాలూ రైతు హక్కుల రక్షణ చట్టం, 2002లో తెచ్చిన జీవవైవిధ్య రక్షణ చట్టం మన సంప్రదాయ పంటలకు మన రైతులే యజమానులనీ, తన జీవ వనరులపై హక్కు భారతదేశానికే సొంతమని ఉద్ఘాటిస్తున్నాయి. పంటల జన్యు సమాచారాన్ని ఎవరితో, ఏ షరతులపై పంచుకోవాలో ఈ చట్టాలు నిర్దేశిస్తున్నాయి. పెరూలో జరుగుతున్న ఒప్పంద సమీక్ష పర్యవసానంగా భారత్ తన సమస్త పంటల జన్యు సమాచారాన్ని ఉమ్మడి నిధికి బదలాయిస్తే దానిపై భారత్ అదుపు కోల్పోతుంది. సంపన్న దేశాల్లోని విత్తన, బయోటెక్ కంపెనీలు, పరిశోధనా సంస్థలు భారతీయ పంటల జన్యుద్రవ్యం(జెర్మ్ ప్లాజం)పై అదుపు సాధించి, వాటిలో మార్పుచేర్పులు చేసి కొత్త వంగడాలను సృష్టించి, వాటిని మళ్లీ మనకే అమ్మవచ్చు. ఆ వంగడాలపై భారత్‌కు ఎటువంటి అదుపూ ఉండదు. అది మన చట్టాలు, మన సార్వభౌమత్వంపై సమ్మెట పోటు అవుతుంది.

పెరూ సభ సవరించే ఒప్పందానికి తలొగ్గితే సోయా, టమాటా, ఆయిల్ పామ్ వంటి వాటి జన్యు సమాచారాన్ని విదేశాల నుంచి పొందగలుగుతామనే అధికారులు ఉన్నారు. కానీ, ఈ పంటల జన్యుక్రమం ఇప్పటికే మనకు అందుబాటులో ఉంది. ఇతర పంటల జన్యుసమాచారం, జన్యు ద్రవ్యాలను వివిధ దేశాలతో నేరుగా ఒప్పందాలు కుదుర్చుకుని సంపాదించవచ్చు. ఏవో కొన్నింటికోసం మన పంటల సమస్త జన్యుసమాచారాన్ని వదులుకోవడం వివేకమనిపించుకోదు. అది మంచి బేరమూ కాదు. అసలు ఇంతవరకు ఈ ఒప్పందం వల్ల మనకేమైనా ఒరిగిందా అన్నదీ తరచిచూసుకోవాలి. భారతదేశం ఇప్పటికే నాలుగు లక్షలకు పైగా విత్తనాల జన్యు సమాచారాన్ని ఉమ్మడి నిధికి సమర్పించుకుంది. వాటిలో రైతులు సొంతంగా ఉత్పన్నం చేసుకున్న వంగడాలూ ఉన్నాయి. మరి దీనికి ప్రతిఫలంగా ఏం సాధించామనేది ప్రశ్న!

### విదేశీ కంపెనీలకే లాభం

ఈ డిజిటల్ యుగంలో కొత్తగా పుట్టుకొచ్చిన ముప్పు- విత్తనాల జన్యు సమాచారాన్ని ఆన్‌లైన్‌లోనే తస్కరించడం. ఒక విత్తనాన్ని విదేశాలకు పంపినప్పుడు అక్కడి శాస్త్రజ్ఞులు దాని జన్యసమాచారాన్ని డిజిటల్‌గా భద్రపరుస్తారు. దీన్ని జన్యు సీక్వెన్స్ డేటా(జీఎస్‌డీ) అంటారు. ఎటువంటి నియంత్రణలు లేకపోతే విదేశీ కంపెనీలు భారతీయ విత్తనాల జీఎస్‌డీని ఉపయోగించి కొత్త ఉత్పత్తులు సృష్టించి, పేటెంట్లు పొంది లాభాలు దండుకోగలుగుతాయి. ఆ లాభాల్లో భారత్‌కు కానీ, మన రైతులకు కానీ వాటా ఇవ్వకుండా ఎగవేయగలుగుతాయి. నేడు ఏ దేశపు విత్తనాల జన్యుసమాచారాన్ని ఎవరు ఎప్పుడు ఎందుకు సేకరించారు, ఆ సమాచారాన్ని ఏం చేస్తున్నారో నిఘా వేసి, అక్రమాలను అరికట్టే యంత్రాంగం లేదు. భారతీయ విత్తనాల జీఎస్‌డీని ఎలా ఉపయోగిస్తున్నారో తెలుసుకోలేని పరిస్థితి ఉంది. ఇక ప్రతిపాదిత సవరణలు నెగ్గితే- గతంలో విత్తనాలు అందించిన భారత్ వంటి దేశాలకు కూడా చెప్పకుండా రహస్యంగా జన్యుసమాచారాన్ని ఉపయోగించుకునేందుకు వీలు కుదురుతుంది. ఇది డిజిటల్ జీవ చౌర్యానికి (బయోపైరసీకి) తలుపులు బార్లా తెరుస్తుంది.

కోరి ప్రమాదంలో పడినట్లే!

వర్ధమాన దేశాల రైతుల హక్కులు, జీవవైవిధ్య రక్షణ కోసం కట్టుబడి ఉన్నాననే భారతదేశం పెరూ సభలో తన మాటలను చేతల్లో చూపాలి. వ్యవస్థాపరమైన జాగ్రత్తలు, పారదర్శకత, నిష్పాక్షికత, జవాబుదారీతనం లేకపోతే అన్ని పంటల జన్యుసమాచారాన్ని ఇతరులతో పంచుకునే ప్రసక్తి లేదని తెగేసి చెప్పాలి. ఉమ్మడి నిధి నుంచి ఏయే దేశాలు ఏయే పంటల జన్యుసమాచారాన్ని తీసుకున్నదీ, దానితో ఏం చేసినదీ ఎప్పటికప్పుడు తెలియజేసే ఏర్పాట్లు ఉండాలి. భారత్ నుంచి సేకరించిన పంటల జీఎస్‌డీని గట్టి నిఘా ఉండే డేటా బేస్‌లలో మాత్రమే భద్రపరచాలని డిమాండ్ చేయాలి. ప్రస్తుత వ్యవస్థలోని లొసుగులను సవరించనిదే కొత్త యంత్రాంగమేదీ ఏర్పాటుచేయకూడదని ఇతర వర్ధమాన దేశాలతో కలసి పట్టుబట్టాలి. భారతదేశ విత్తనాలు తరాలుగా మన రైతులు, ఆదివాసీలు ప్రయోగాలు చేసి మరీ సృష్టించుకున్నవి. అంతర్జాతీయ ఒప్పందం పేరిట మన పంటల జన్యు వారసత్వాన్ని ఒకసారి వదులుకుంటే మళ్లీ దానిపై అదుపు సాధించడం అసాధ్యం. మన రైతుల నెత్తిపై అంతర్జాతీయ విత్తన కంపెనీల పెత్తనాన్ని కోరి అనుమతించినట్లు అవుతుంది. దేశ ఆహార భద్రతకు ముప్పు తెచ్చుకున్నవాళ్లమవుతాం. ఈ ప్రమాదాలను నివారించే విధంగా పెరూ సభలో భారత్ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తన ప్రయోజనాలను కాపాడుకోవాలి

## నగర భారతానికి సాంకేతిక నగిషీలు

ఈ ఏడాది భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ పురస్కారాలు పొందిన శాస్త్రవేత్తలు క్వాంటమ్ టన్నెలింగ్, మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్ వంటి సాంకేతికతలను అభివృద్ధి చేశారు. ప్రపంచవ్యాప్తంగా నగర సమాజాలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను అవి సమర్థంగా పరిష్కరించగలవు. వాటిని అందిపుచ్చుకుంటే భారతీయ నగరాలు సైతం గణనీయమైన వృద్ధిని సాధించగలుగుతాయి. జనజీవన నాణ్యత కూడా మెరుగుపడుతుంది. సుసుము కిటిగావా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ ఎం.యాగీలు ఈ సంవత్సరంలో రసాయన శాస్త్రంలో నోబెల్ సాధించారు. వారు అభివృద్ధి చేసిన మెటల్ ఆర్గానిక్ ఫ్రేంవర్క్(ఎంవోఎఫ్)లు గాలిలోని తేమను గ్రహించడం ద్వారా నీటి తయారీకి ఉపయోగపడతాయి. వాతావరణంలోని విషపూరిత కార్బన్ డయాక్సైడ్‌ను సంగ్రహించడానికీ అవి అక్కరకొస్తాయి. ఎంవోఎఫ్‌ల తయారీకి శాస్త్రవేత్తలు 1989లోనే 'పోరస్ కోఆర్డినేషన్ పాలిమర్స్' అనే సిద్ధాంతాన్ని రూపొందించారు. ఆ మేరకు వాయువులను వేరు చేయడం, నిల్వ చేయడం, వినియోగించడంపై దృష్టి కేంద్రీకరించారు. ఇందుకు అవసరమైన సంక్లిష్టమైన అణువుల తయారీకి ఎంతో శ్రమించారు. వాటి అంతర్గత స్వరూపం స్ఫటిక నిర్మాణంలా ఉండి, ఇతర అణువులను తమలో పట్టి ఉంచుతాయి. కాబట్టే, వాటితో తయారైన ఎంవోఎఫ్‌లు స్పాంజ్ నీటిని పీల్చుకున్నట్లుగా గాలిలోని వివిధ వాయువులను సంగ్రహిస్తాయి. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌లతో ఉపయోగాలు అన్నీఇన్నీ కావు. 'కాల్ఫ్-20'గా పిలిచే ఎంవోఎఫ్ పారిశ్రామిక వ్యర్థాలు, అక్కడి పరిసరాల్లోని కార్బన్ డయాక్సైడ్‌ను సమర్థంగా గ్రహిస్తుంది. ఎంవోఎఫ్-303 ఏమో రాత్రిపూట వాతావరణంలోని నీటి ఆవిరిని గ్రహించి, తరవాత సూర్యకాంతిలో దాన్ని విడుదల చేస్తుంది. తద్వారా తాగునీరు ఉత్పత్తి అవుతుంది. అలా ఎడారి ప్రాంతాలు, నగరాల్లో నీటి కొరతను తీర్చవచ్చు. నీళ్లలోంచి రసాయనాలను, వ్యర్థ జలాల నుంచి అరుదైన లోహాలూ కాలుష్య కారకాలను విడగొట్టే ఫ్రేమ్‌వర్క్‌లూ ఉన్నాయి. ఇంకొన్ని ఎంవోఎఫ్‌లు ఒక మోస్తరు పీడనం దగ్గర హైడ్రోజన్, మీథేన్ వాయువులను సురక్షితంగా నిల్వ చేయగలవు. కాబట్టి శుద్ధ ఇంధన రంగంలో ఈ సాంకేతికతలు బాగా ఉపయుక్తమవుతాయి. ఎంవోఎఫ్‌లను జలశుద్ధి వ్యవస్థల్లో వినియోగిస్తే- నీటి నుంచి లెడ్, ఆర్సెనిక్ వంటి భార లోహాలతో పాటు కాలుష్య కారకాలనూ వేరు చేయవచ్చు. అధిక జనసాంద్రత, విపరీతమైన వాహనాల రద్దీ నెలకొన్న ప్రాంతాల్లో ఎంవోఎఫ్‌ల వినియోగం వాయు నాణ్యతను పెంపొందిస్తుంది. ఎంవోఎఫ్‌లోని 'హై ఇంటర్నల్ సర్ఫేస్ ఏరియా' పరిశ్రమల నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి నిల్వ చేస్తుంది. తద్వారా పర్యావరణాన్ని పరిశుభ్రపరుస్తుంది. సూపర్ కెపాసిటర్లు, బ్యాటరీల్లో మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌ను వాడటం వల్ల అర్బన్ పవర్ గ్రిడ్లు, విద్యుత్ వాహనాల్లో కరెంటును సురక్షితంగా నిక్షిప్తం చేయడం వీలవుతుంది. నీటి సరఫరా పైపులు, భవనాల పైకప్పుల మీద ఎంవోఎఫ్ పూత పూయగలిగితే, అవి దీర్ఘకాలం మనగలుగుతాయి. ఈ విధంగా నగర మౌలిక వసతుల నిర్మాణం, నిర్వహణలో ఎంవోఎఫ్‌లు బాగా సాయపడతాయి. భౌతికశాస్త్రంలో నోబెల్ సాధించిన జాన్ క్లార్క్, మిషెల్ డివోరెట్, జాన్ ఎం.మార్టినిస్‌లు 'సబ్-అటామిక్ క్వాంటమ్ టన్నెలింగ్'పై పరిశోధనలు చేశారు. అవి క్వాంటమ్ సాంకేతిక విప్లవానికి బాటలు పరిచాయి. సాధారణంగా మనం ఎలక్ట్రాన్లు, ప్రోటాన్లు, పరమాణువులు, పరమాణు కేంద్రకాల వంటి పదార్థ మూలకణాల ప్రవర్తనను నేరుగా గమనించలేం. వాటికి ఏమైనా అడ్డంకులు ఎదురైనప్పుడు పైనుంచో, పక్క నుంచో కాకుండా... తమకు అడ్డుగా ఉన్నవాటిని సొరంగంలా చీల్చుకుని ముందుకు వెళ్తాయి. ఈ ప్రక్రియనే క్వాంటం టన్నెలింగ్ అంటారు. 'జోసెఫెన్స్ జంక్షన్' అనే బుల్లి ఎలక్ట్రిక్ సర్క్యూట్ ద్వారా శాస్త్రవేత్తలు దీన్ని రుజువు చేశారు. ఈ ప్రయోగం సూపర్ కండక్టింగ్ ప్రాసెసర్లు, క్వాంటం సెన్సర్ల తయారీకి దారితీసింది. వీటి వల్ల ఎంఆర్ఐ, ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి వైద్య పరీక్షలను అత్యంత కచ్చితత్వంతో చేపట్టడం వీలవుతోంది. నావిగేషన్, జియొలాజికల్ సర్వేల్లోనూ 'క్వాంటం టన్నెలింగ్'ను ఉపయోగిస్తారు. క్వాంటం టన్నెలింగ్ సూత్రాల ఆధారంగా రూపొందించిన సాంకేతికతలు నగరభారతం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలను సమర్థంగా పరిష్కరించగలవు. క్వాంటం అల్గారిథమ్‌లు వాహనాల రద్దీని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తాయి. సిగ్నలింగ్, దారి మార్పు సూచనల ద్వారా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తాయి. ప్రజారవాణా, అత్యవసర సేవలు, వ్యర్థాల సేకరణ, నీటి సరఫరా వ్యవస్థలను మరింత మెరుగ్గా మార్చడానికీ దోహదపడతాయి. సూపర్ కండక్టింగ్, క్వాంటం ఇంటర్నెట్ ఉపకరణాలు నగర భద్రతను పర్యవేక్షిస్తాయి. పైపులు, కేబుల్స్ వంటి భూగర్భ వసతులను మ్యాపింగ్ చేయడానికి ఉపకరిస్తాయి. వంతెనలు, సొరంగాలు, భవనాల్లో నిర్మాణ లోపాలను పసిగట్టి మరమ్మతులనూ సూచిస్తాయి. క్వాంటం డిస్ట్రిబ్యూషన్ టెక్నాలజీ ఏమో సైబర్ దాడుల నుంచి ఆసుపత్రులు, అత్యవసర సేవలు, బ్యాంకుల కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లకు భద్రత కల్పించగలదు. నగరాల వికాసానికీ, అక్కడి జీవన ప్రమాణాల పెంపునకు దోహదపడగల ఎంవోఎఫ్‌లు, క్వాంటం సాంకేతికతలను అందిపుచ్చుకోవడంపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి.



## రూపాయి ఎందుకు బలహీనపడుతోంది? అంతర్జాతీయంగా డాలర్ సంబంధంలో పూర్తి విశ్లేషణ..

భారతీయ రూపాయి విలువ అమెరికన్ డాలర్‌తో పోలిస్తే నిరంతరం బలహీనపడటం భారత ఆర్థిక వ్యవస్థలో కీలక చర్చా అంశంగా మారింది. స్వాతంత్ర్యం సమయంలో రూపాయి - డాలర్ విలువలు సమానంగా ఉండగా, నేడు ఒక డాలర్‌కు దాదాపు ?90 చెల్లించాల్సి వస్తోంది. ఈ మార్పు కేవలం గణాంకం మాత్రమే కాదు.. దేశ విదేశీ వాణిజ్యం, పెట్టుబడులు, ద్రవ్యోల్బణం, ప్రజల జీవన వ్యయం వరకు ప్రభావం చూపే సమగ్ర ఆర్థిక అభివృద్ధి ప్రతిబింబం. ఈ నేపథ్యంలో రూపాయి - డాలర్ సంబంధం ఎలా మారింది.. ఎందుకు మారింది? భవిష్యత్తులో ఏ దిశగా వెళ్లబోతోందన్నది విశ్లేషించడం అత్యంత అవసరం.


న్యాయస్థానం ఎదుట రాజకీయ ప్రదర్శన.. జగన్ కొత్త రాజకీయ నాటకం దేనికి?

అంతర్జాతీయంగా గ్లోబల్ మార్కెట్ ఒత్తిళ్లు, అమెరికా ఫెడరల్ విధానాలు, భారత దిగుమతి ఆధారిత వైఖరి, అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహం వంటి ఎన్నో అంశాలు రూపాయి బలహీనతకు కారణాలుగా నిలుస్తున్నాయి.

డీ- వాల్యుయేషన్ చేసుకోవడంతో పాటు..

హోమ్ మేకర్స్..వర్కింగ్ విమెన్.. సమాన బాధ్యతలకు గుర్తింపు ఎవరికీ?

దేశానికి 1947లో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటికి అమెరికన్ డాలర్, ఇండియన్ రూపాయి విలువ సమానంగా ఉండేది. కాలానుగుణంగా అనేక ఆర్థిక సవాళ్లు, వ్యవస్థాపక మార్పుల కారణంగా రూపాయి విలువలో తరుగుదల ఏర్పడింది. 1947 తర్వాత రూపాయి విలువలో మూడు ప్రధాన దశల్లో రూపాయి విలువ పతనం (డీ-వాల్యుయేషన్) జరిగింది. 1966లో జరిగిన మొదటి ప్రధాన డీ-వ్యాల్యుయేషన్‌లో డాలర్ ధర రూ. 4.75 నుండి రూ.7.10కు పెరిగింది. 1991లో జరిగిన ఆర్థిక సంక్షోభం రూపాయి విలువపై మరింత ఒత్తిడిని పెంచింది. గత పదేళ్లలో రూపాయి విలువ ఘోరంగా పడిపోయింది. రూపాయి విలువను ప్రభావితం చేసే విషయంలో దేశీయంగా, అంతర్జాతీయంగా అనేక కారణాలు తోడయ్యాయి. దేశ దిగుమతులు, ఎగుమతుల కంటే ఎక్కువగా ఉండటంతో వ్యాపార లోటు ఏర్పడి దిగుమతులకు చెల్లించే ద్రవ్యం (డాలర్) డిమాండ్ పెరిగిపోతుంది. ఇది రూపాయి విలువను తగ్గించడానికి దోహదపడుతుంది. ఇక విదేశీ పోర్ట్ పోలియోల ఉపసంహరణ కూడా దేశం నుండి డాలర్ బయటికి వెళ్లడాన్ని సూచిస్తోంది. ఇది రూపాయిపై మరింత ఒత్తిడిని పెంచుతుంది.



ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలు.. శాస్త్రీయ దృక్పథం అవసరం!

బలమైన అమెరికన్ డాలర్.. వడ్డీ రేట్లు

అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచినప్పుడు, అమెరికన్ ఆస్తులపై తిరుగుబాటు పెరుగుతుంది. ఇది భారత దేశంతో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుండి డాలర్‌ను ఆకర్షిస్తుంది. దాని, విలువను మరింత పెంచుతుంది. దేశీయ ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2-6 శాతం లక్ష్య పరిధిని మించి, 2024 అక్టోబర్‌లో 6.77 శాతానికి చేరుకుంది. ప్రధాన వాణిజ్య భాగస్వాములతో పోలిస్తే అధిక ద్రవ్యోల్బణం.. ఎగుమతుల ప్రతిస్పందనను తగ్గిస్తుంది. అలాగే భారతదేశం క్రూడాయిల్ దిగుమతిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. 2024లో క్రూడాయిల్ ధరలు 10 శాతం కంటే ఎక్కువగా పెరిగి నప్పుడు, క్రూడాయిల్ బిల్లు డాలర్ డిమాండ్‌ను పెంచింది.

గాంధీ కల.. అంబేద్కర్ కలం.. మన స్వేచ్ఛా శిల్పం!

అనుకూల, ప్రతికూల ప్రభావాలు..

రూపాయి విలువ తగ్గినప్పుడు ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుంది. విదేశీ మార్కెట్లలో భారతీయ వస్తువులు, వాటి సేవలు తక్కువ ధరకు లభిస్తాయి. ఇది ఐటీ, ఫార్మా, టెక్స్‌టైల్ వంటి ఎగుమతి - ఆధారిత రంగాలకు లాభ దాయకంగా ఉంటుంది. అలాగే రూపాయి విలువ తగ్గడం వల్ల దేశానికి కొన్ని ప్రయోజనాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉంటాయి.. అవి దేశంలోకి వచ్చిన దిగుమతులు ఖరీదైనవిగా మారి పోతాయి. డాలర్‌లో ధర నిర్ణయించబడే క్రూడాయిల్, బంగారం, ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువులు ధర అమాంతం పెరుగుతుంది. ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. అలాగే సామాన్య ప్రజల నిల్వలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. 2024 జూన్ నాటికి భారతదేశ బాహ్య అప్పు %వి%620.7 బిలియన్లు ఉంది. రూపాయి విలువ తగ్గితే, దేశం ఈ అప్పులను చెల్లించడానికి మరింత ఖర్చు చేయాల్సి ఉంటుంది, ఇది ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపుతుంది. విదేశీ యాత్రల ఖర్చు పెరిగి పోతుంది. అలాగే విదేశీ యాత్రలు, విద్యాభ్యాసం ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి.

భవిష్యత్ మార్గం..

అందుకే, రూపాయి విలువలోని తేడాను తగ్గించడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఆర్థిక నిపుణులు కింది వ్యూహాలను సూచిస్తున్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సా హకం, పీఎల్ఐ వంటి పథకాలు, చర్యల ద్వారా ఎగుమ తులను ప్రోత్సహిస్తున్నారు. ఇది మరింతగా పెరగాలి. 2024 నవంబరులో, భారత ఎగుమతులు సంవత్సరానికి 10.3 శాతం పెరిగాయి. ఇది సరైన దిశలో ఒక ముందడుగు.. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి వ్యాపార, స్నేహపూర్వక వాతావరణాన్ని మెరుగు పరచాలి. ఏప్రిల్-సెప్టెంబర్ 2024 మధ్యకాలంలో, భారతదేశం %వి%46.1 బిలియన్ల (ఎఫ్‌డీఐ)ని పొందింది. ఇది సానుకూల సూచన. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించడానికి ముడి పెట్టుబడిని లక్ష్యంగా చేసుకోవడం కొనసాగించాలి. ఇది రూపాయి కొనసాగింపుపై విశ్వాసాన్ని పెంచుతుంది. అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఇతర దేశాలతో రూపాయితో వాణిజ్యాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు దీర్ఘకాలిక వ్యూహంలో ముఖ్యమైనవి. అలాగే విస్తృతమైన, స్థిరమైన విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆర్‌బీఐకి అత్యవసర సమయా ల్లో మార్కెట్ అస్థిరతను నిర్వహించడానికి మద్దతు ఇస్తాయి.

దీర్ఘకాలంలో రూపాయి స్థిరత్వం..

చివరిగా.. భారతీయ రూపాయి, అమెరికన్ డాలర్ మధ్య సంబంధం ఒక సంక్లిష్టమైన అలాగే ఒక డైనమిక్ అంశం కూడా..

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం- 28 - నవంబర్- 2025

## రాక్ క్లైమ్బింగ్ క్యాంపు నందు అద్భుత ప్రతిభ కనబరిచిన ఆర్ట్స్ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్లు




కడప **కదిలించే వార్త/ నవంబర్ 27 :** అడ్వెంచర్ క్యాంపులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్.జి.రవీంద్రనాథ్ అన్నారు. నవంబర్ నెల 10వ తేదీ నుండి 21 తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో జాతీయస్థాయిలో నిర్వహించబడిన రాక్ క్లైమ్బింగ్ క్యాంపులో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని ప్రతిభ కనబరచిన ఎన్.సి.సి క్యాడెట్లు బీఎస్సీ కంప్యూటర్స్ సైన్స్ విద్యార్థి సయ్యద్ అలీ, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థి మహమ్మద్ లను కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్ నందు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.సి.సి అధికారి కెప్టెన్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ విద్యార్థులు అడ్వెంచర్ కాంపుల్లో పాల్గొనడం ద్వారా ఒత్తిడిలను ఎదుర్కొనే సామర్థ్యం పెంపొందడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ మహేష్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, క్యాడెట్లు పాల్గొన్నారు.

## ట్రస్టుకు సంబంధించిన ఆస్తులను కాపాడాలి అఖిలపక్ష నాయకుల డిమాండ్



కడప **కదిలించే వార్త/ నవంబర్ 27 :** కడప నగరం పాత బస్టాండ్ సమీపంలోని యాదాల పిచ్చయ్య చారి ట్రబుల్ ట్రస్టుకు సంబంధించిన భూములను కొంతమంది భూకబ్జాదారుల ఆక్రమించి , కమర్షియల్ కాంప్లెక్స్ గా ఉపయోగిస్తూ ట్రస్టు ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రస్తుత ఆస్తులను కాపాడాలని అఖిలపక్ష నాయకులు బి నారాయణ, సత్తార్, కిషోర్, షఫీ,గుర్రప్ప, సుబ్బరాయుడు,జయవర్ధన్, అంజి లు డిమాండ్ చేశారు.గురువారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ట్రస్టుకు సంబంధించిన ప్రాపర్టీ సీరియల్ నెంబర్ 2 కడప కడప టౌన్ నాగరాజు పేట సర్వేనెంబర్ 5 లో ఒక ఎకరం ఆరు సెంట్లు భూమి, సర్వే నెంబర్ 6/1 లో 14 సెంట్లు మొత్తం కలిపి ఒక ఎకరం 20 సెంట్లు భూమి కలదని, అయితే ఈ యొక్క భూమిని అమ్మాయిలకు సంబంధించిన పాఠశాలలకు గాని, సామాజిక సేవ కోసం ఉపయోగించాలని ఉన్నప్పటికీ అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు పార్టీ యొక్క అండదండలు తీసుకుని కాంప్లెక్స్ నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. ట్రస్టుకు సంబంధించిన దాతలు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని బైలా లో తీర్మానం చేసినప్పటికీ కడప నగరంలోని అధికార పార్టీ నాయకులు మాత్రం బైలా యొక్క తీర్మానాలను మార్చేసి తమ యొక్క స్వార్థ లాభ ప్రయోజనాల కోసం ట్రస్ట్ భూములను వాడుకోవడం సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు యొక్క నిబంధనలను పక్కన పెట్టి నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ నిర్మాణ పనులు చేస్తారని వారు ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ట్రస్ట్ కి సంబంధించిన భూములను కాపాడాలని, ట్రస్టుకు సంబంధించిన ఆశయాలకు అనుగుణంగా ఆ భూమిని ఉపయోగించాలని లేని యెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవర కృష్ణ,శంకర్, రాజేంద్ర ప్రసాద్, కైపు రామాంజనేయులు, నాగేంద్ర, ఓబయ్య, గోపి,ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం.



కడప **కదిలించే వార్త/ నవంబర్ 27 :** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడప ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం.




కడప **కదిలించే వార్త/ నవంబర్ 27 :** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### ఆర్ యస్ యు కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్



కడప **కదిలించే వార్త/ నవంబర్ 27 :** పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలి అని కడప నగరంలోని స్థానిక వై జంక్షన్ సర్కిల్లో ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో గురువారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ సంఘం కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్ మాట్లాడుతూ .ఆరు సెమిస్టర్ల ఫీజు 4,200కోట్లతో పాటు స్కాలర్షిప్ రూ2200 కోట్లు కలిపి మొత్తం కలిపి రూ 6400 కోట్ల బకాయిలు ఉంటే 600 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం ఎస్సీ,బిసి, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేస్తోందని అన్నారు.ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో 60 డిగ్రీ కళాశాలలు మూడపడాయని,ఇది తెలిపినా ఆయా సంఘాల పై ప్రభుత్వం కప్పట ప్రేమ చూపుతుందన్నారు.ఇది తెలిసినా ఆయా సంఘాల జేఏసీ ఇటీవల లోకేష్ కు 11 డిమాండ్ల పత్రాన్ని అందించిందన్నారు.కూటమి ప్రభుత్వం 17కు గాను 10 ప్రభుత్వ వైద్య కాలేశాలలు (ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్షిప్(పీపీపీ) పేరుతో 33 ఏళ్ల కోసం ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇవ్వాలని ఇవ్వాలని నిర్ణయించడాని వ్యతిరేకించారు 100 ఎంబి బిఎస్ సీట్లను ప్రభుత్వ కోటలోనే కేటాయిస్తామని లోకేష్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 107 108 జీవోలు రద్దు చేయకుండా గత ప్రభుత్వం మాదిరిగా 2024-2025 -2026 లో సీట్లు భర్తీ చేస్తామని విమర్శించారు. ఆ పది వైద్య కళాశాలల ప్రవేటికన్నాకు ఎత్నిస్తున్నారని 765 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరా రూపాయలు వందల కన్నా కార్పొరేటర్లకు కారు చవుకుగా కట్టబెట్టారని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సులు పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు ప్రొఫెసర్ పోస్టుల భర్తీ చేయకపోవడంతో నాణ్యమైన వైద్యాన్ని ప్రజలు అందుకోలేకపోతున్నారు. ఆరోగ్య శ్రీ పథకం కింద రూపాయలు వేలకోట్ల బకాయిలు పెరుకోపోయినా పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. రూపాయలు 6400 కోట్లు ఫీజు బకాయిలు విడుదల చెల్లించాలని అవినాష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ సందీప్. కిరణ్ . చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందుకునిప్రభుత్వం కు ధన్యవాదములు తెలిపిన రైతులు.

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడుంటుంది: పి ఏ సి ఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్.

రైతులతో మాట్లాడి,యూరియా పంపిణీ ని పరిశీలించిన డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు.



వరదయ్యపాలెం **కదిలించే వార్త/ నవంబర్ 27 :** రైతు ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఎరువులు, ముఖ్యంగా యూరియా, పంటల పెరుగుదలకు కీలక పాత్ర పోషిస్తాయి. రైతులు అవసరమైన సమయానికి యూరియా అందుకోవడం అంటే పంటల అభివృద్ధికి, ఉత్పత్తి పెరుగుదలకు ఒక పెద్ద అడుగు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరపున యూరియా పంపిణీ జరగడం రైతులలో ఆనందాన్ని కలిగించింది.యూరియా అందుకున్న రైతులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, రైతులకు సమయానుకూల సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్న ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా మరొకసారి రైతుల పక్షాన నిలిచింది.రైతుల అవసరాలు, సమస్యలను తెలుసుకుని, పారదర్శకంగా యూరియా పంపిణీ జరిగేలా కడూరు పి ఏ సి ఎస్ చైర్మన్ ఆణిముత్యం నందకిశోర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. రైతు సమస్యలను దగ్గరగా గమనించి, వాటి పరిష్కారంపై దృష్టి సారించడం ఆయన సేవా భావాన్ని ప్రతిబింబిస్తోంది.అదే విధంగా, డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతు ధైర్యంగా నిలబడితేనే గ్రామం ఎదుగుతుందని, వ్యవసాయం బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.రైతు బలపడితేనే దేశం బలపడుతుంది"ఈ కార్యక్రమం రైతుల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, వ్యవసాయ వృద్ధికి బాటలు వేస్తుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రైతుల చేతికి శక్తినిస్తాయి, పంటలకు ఊపునిస్తాయి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయి.భవిష్యత్తులో కూడా ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి తోడ్పడాలని రైతులు ఆకాంక్షించారు.

## బీసీ కులాలకు అమరావతిలో భవనాలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

బీసీ కార్పొరేషన్ల పాలకమండళ్ల నేతృత్వంలో ఆదరణ 3.0 అమలు

కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్న వైసీపీ : మంత్రి సవిత

వైసీపీలో బీసీలు పార్టీ అధ్యక్షులు కాగలరా..? : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ఘనంగా సగర పాలక మండలి ప్రమాణ స్వీకారం







విజయవాడ, **కదిలించే వార్త/ నవంబర్ 27 :** విజయవాడ/అమరావతి : అన్ని బీసీ కులాలకు అమరావతిలో భవనాలు నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆయా బీసీ కులాల కార్పొరేషన్ పాలక మండలి నేతృత్వంలోనే ఆదరణ 3.0 నిధులు వినియోగించనున్నట్లు వెల్లడించారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో బీసీలను అన్ని రకాల వేధింపులకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. విజయవాడ నగరంలోని గొల్లపూడి బీసీ భవన్ లో సగర కార్పొరేషన్ పాలక మండలి ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీల కుల వృత్తులకు ఆర్థిక భరోసా కలిగించేలా ఆదరణ 3.0 పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని ఆయా బీసీ కార్పొరేషన్ల పాలక మండళ్ల నేతృత్వంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

### రాజ్యాధికారంలో బీసీల భాగస్వామ్యం

రాజ్యాధికారంలో బీసీలను భాగస్వామ్యం చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా నామినేటెడ్, ఇతర పదవుల కేటాయింపుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా అమరావతిలో అన్ని బీసీ కులాలకు భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తోందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ కూటమి విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

### వైసీపీ తప్పుడు ప్రచ్ఛారాన్ని అడ్డుకోండి...

కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూడలేక వైసీపీ విషం కక్కుతోందని, సోషల్ మీడియా, సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని, ప్రజల్లో నిరంతరం ఉండి ప్రభుత్వం మంచిని వివరించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయిదేళ్ల కాలంలో బీసీలను జగన్ అన్ని రకాలుగా వేధించారని, తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. బీసీలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రధాన లక్ష్యమన్నారు.

### వైసీపీలో బీసీలు పార్టీ అధ్యక్షులు కాగలరా..?

టీడీపీ బీసీల పార్టీ అని, తాను టీడీపీలో ఉండడం వల్లే పార్టీకి అధ్యక్షున్ని కాగలిగానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బీసీ అయినప్పటికీ సీఎం చంద్రబాబు అందలమెక్కించారన్నారు. వైసీపీలో బీసీలు అధ్యక్షులు కాగలరా..? అని ప్రశ్నించారు. కార్యకర్తలకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు. కార్యకర్తలను విస్మరిస్తే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సంహించబోరన్నారు. అంతకుముందు సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్లతో మంత్రి సవిత సమక్షంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, అధిక సంఖ్యలో సగర సామాజిక వర్గీయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయినాధునికి విశేష పూజలు



ఆలయ ప్రాంగణం దీపాలంకరణ

ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య

పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 27 :** పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్టమొదటగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయినాధునికి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొ క్కులు చెల్లించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు అందుకుంటున్నారని, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తురూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా ఫలకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పాదయాత్రకు ఘన స్వాగతం



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 27 :** తెలంగాణాలోని జోగులాంబ శక్తిపీఠం నుంచి అమ్మవారి ఆశీస్సులతో మొదలైన ఇద్దరు అయ్యప్ప స్వాముల మహాపాదయాత్ర గురువారం లింగాల మండలం రామట్లపల్లె గ్రామానికి చేరుకుంది. అంబకపల్లె అవులస్వామీ బృందం శబరిమల మహా పాదయాత్ర చేపట్టింది. రామట్లపల్లె వైఎస్ఆర్సిపి సర్పంచ్ ఇరికిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి అయ్యప్పల మహా పాదయాత్ర గురుస్వామినీ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మహా పాదయాత్ర స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు. నెల రోజుల కు పైగా అత్యంత భక్తి శ్రద్ధలతో సాగే మహా పాదయాత్రలో ఉన్న గురుస్వాముల నుంచి వైఎస్ఆర్సిపి సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామట్లపల్లె గ్రామ అయ్యప్ప బృందం పాల్గొనారు.

## డి ఎమ్ డబ్ల్యూ ఓ ను కలిసిన జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లా



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 27 :**ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల అనుసారంగా ప్రతి మసీదు ఆస్తులను వక్ఫ్ బోర్డ్లో భద్రపరుచుకొనే ప్రక్రియలో భాగంగా వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా డిఎండబ్ల్యూ తో భేటీ అయ్యారు. పులివెందుల మసీద్ ధర్మకర్తలు మరియు ధర్మ పండితులు గురువారం కలెక్టర్ ఆఫీసులో ఉన్న వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో డి ఎండబ్ల్యూఓ ని మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సత్కరించారు. పులివెందుల నియోజకవర్గంలోని ఎన్ని మసీదులు వక్ఫ్ బోర్డ్ లో రిజిస్టర్ అయినాయి ఇంకా ఎన్ని బ్యాలెన్స్ ఉన్నాయి, మసీదు స్థలాలు రిజిస్టర్ అయినాయా లేదా తదితర వివరాలను కోరగా అందుకు సానుకూలంగా స్పందించి డిఎండబ్ల్యూఓ అన్ని వివరాలు తెలుపుతూ ప్రతి ముస్లిం సోదరుడు తమ యొక్క మాసీదు స్థలాలను వక్ఫ్ బోర్డులో రిజిస్టర్ చేయించి భద్రపరుచె కార్యక్రమం నిర్వహించాలని పేర్కొన్నారు.. వక్ఫ బోర్డ్ ఇన్స్పెక్టర్ వసీం తో మాట్లాడుతూ ఇమామ్ మౌజన్ లకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కొత్తవి విడుదల చేసే ప్రక్రియను పై అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం మౌలానా మరియు అబ్దుల్లాహ్ మౌలానా, ఆఫీస్ రజాక్ సాబ్, పట్టణ వైసీపీ ముస్లిం అధ్యక్షుడు షబ్బీర్ ఇలియాజ్ మహబాషా తదితరులు పాల్గొన్నారు.

## అరటి రైతులపై జగన్ మొసలి కన్నీరు

### పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్





పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 27 :** పులివెందుల ఎమ్మెల్యే జగన్ అరటి రైతుల కష్టాలపై చూపుతున్న ప్రేమ అంతా కపటం, మొసలి కన్నీరు మాత్రమేనని, ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా ఈ ప్రాంత రైతులను పట్టించుకోలేదని పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ మరియు సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం పులివెందుల మరియు సింహాద్రిపురం మార్కెట్ యార్డు చైర్మన్లు పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పలు అరటి తోటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో జగన్ మోహన్ రెడ్డిపై విమర్శల దాడి చేశారు. గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో వేలాది మంది రైతులు అరటి సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. గత ఐదేళ్లుగా వారు ధరలు లేక, పంట నష్టపోయి కుమిలిపోతున్నా, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్క రోజు కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు. ఇవాళ అధికారం పోయిన తర్వాత, కేవలం తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికి ఆయన అరటి రైతుల వద్దకు వస్తున్నారు. ఆయన చెబుతున్న అరటి ధరలు, హామీలన్నీ నిస్సందేహంగా అబద్ధాలే అని ఈ పులివెందుల ప్రాంత రైతులే ముక్తకంఠంతో అంటున్నారు. రైతులను ఇంత దారుణంగా మోసం చేసిన నాయకుడు చరిత్రలో లేరు. రైతులను పావుగా వాడుకుంటున్నారు: సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామసురా రెడ్డి. అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ రైతుల పట్ల ప్రేమ చూపించని జగన్, ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఆయనకు రైతుల కష్టం కంటే, తన రాజకీయ లబ్ధి మాత్రమే ముఖ్యం. అందుకోసమే ఈ ప్రాంత రైతులను కేవలం రాజకీయ పావుగా వాడుకుంటున్నారు. అరటి తోటలను పరిశీలించినప్పుడు రైతులు పడ్డ కష్టాన్ని, నష్టాన్ని చూసి మా మనసు కలచిపోయింది. ఐదేళ్లు అధికారంలో ఉండి అరటి కొనుగోలుకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఆయన నిర్లక్ష్యానికి, కపట ప్రేమకు నిదర్శనం. ఎన్నికల ముందు అరటి ధరలు, కొనుగోలుపై ఆయన చెప్పిన అన్నీ అబద్ధాలేనని నేడు స్పష్టమైంది. రైతులను ఇకనైనా తప్పుదోవ పట్టించడం మానుకోవాలి," అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రాంత రైతులు జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయారని, ఆయన ప్రకటనలు ఇకపై నమ్మే స్థితిలో లేరని వారు స్పష్టం చేశారు.

# విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

## కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి



వేంపల్లె **కదిలించే వార్త/ నవంబర్ 27 :** విద్యార్థులు బాగా చదువుకుని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావడంతో పాటు విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పేర్కొన్నారు. ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం పులివెందులకు చెందిన స్నేహిత అమృత హస్తం సేవా సమితి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మొమ్మెల రాజుకు స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణం కొరకు రూ 25వేల నగదును కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అందజేశారు. స్నేహిత అమృత హస్తం సేవా సమితి రక్తం అవసరమైన వారికి రక్తాన్ని సేకరించడంలోనూ, పేద విద్యార్థులకు ఎపి ఆర్ జెసి పాలిసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం హర్షనీయం అన్నారు. కోవిడ్ లాంటి విపత్తుల వేళ తన టీం సహాయంతో సేవలు అందించడంలోను రాజు విశేష కృషి చేశారని కొనియాడారు. రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవకు నడుము బిగించాలని కోరారు. అనంతరం అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజును దుశ్శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీమణి విజయలక్ష్మి, గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూలీ స్టిక్ ఆసుపత్రి లో గుండెకు సంబంధిత అత్యాధునిక వైద్య సేవలు

## ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మోహన్ రావు



కడప **కదిలించే వార్త/ నవంబర్ 27 :** కడప నగరంలోని హెూలిస్టిక్ ఆస్పత్రిలో గుండె సంబంధిత సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ మోహన్‌రావు తెలిపారు. గురువారం కడప నగరం హెూలిస్టిక్ ఆస్పత్రిలో డాక్టర్ మోహన్‌రావు, ఇతర గుండె వైద్య నిపుణులు, సిబ్బందితో కలిసి మీడియాతో మాట్లాడారు. గత నెలరోజులుగా కొత్త టెక్నాలజీతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సాధారణంగా గుండె సమస్యకు సంబంధించి యాంజోప్లాస్టీ చేస్తారన్నారు. అయితే శరీరంలో క్యాల్షియం ఉన్నట్లయితే యాంజీ ప్లాస్టీ చేయడం కుదరదన్నారు. ఈ విషయంగా క్యాల్షియంను గుర్తించేందుకు టెక్నాలజీకి అనుగుణంగా వివిధ రకాల పద్దతులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.అయితే తమ ఆస్పత్రిలో ఐవస్ పద్దతిలో క్యాల్షియంను గుర్తించి దానిని బ్రేక్ డౌన్ చేసేందుకు ఇంట్రావ్యాక్సో లిట్రో థెరపీ బెలూన్ వాడి పొసిజర్ విజయవంతం చేస్తామన్నారు. తాజాగా ఓ బాధితుడికి ఈ విధానాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రజలు దూర ప్రాంతాల్లోని నగరాలకు వెళ్లకుండా స్థానికంగా తమ ఆస్పత్రిలో లభిస్తున్న వైద్య సేవలను తక్కువ ఖర్చుతో చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్నా! మీకోసం కార్యక్రమం

## మండల ప్రత్యేక అధికారి పి రమాదేవి మరియు మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 27 :** పులివెందుల మండలంలోని రాగిమానుపల్లె గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాపులివెందుల మండల ప్రత్యేక అధికారి పి రమాదేవి మరియు మండల వ్యవసాయ చెన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఈస్తూ పంచ సూత్రాలని ప్రవేశపెట్టింది ఇందులో భాగంగా ప్రతి ఎకరాకు నీటి భద్రత మరియు డిమాండ్ ఆధారిత పంటలు అధిక ప్రాధాన్యత మరియు సాగుకు టెక్నాలజీ జోడింపు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత మరియు రైతులు పండించే వివిధ రకాల పంటల ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాముఖ్యత కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నాము అదేవిధంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల గడపగడపకు వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల పథకాలు గురించి క్లుప్తంగా వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయఅసిస్టెంట్ శివ ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మాబున్ని తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

## కరస్పాండెంట్ బి ఎస్ రమణారెడ్డి పుట్టినరోజు భవన నిర్మాణం కొరకు 25 వేలు విరాళం



పులివెందుల అర్బన్ **కదిలించే వార్త/ నవంబర్ 27:** విద్యార్థులు బాగా చదువుకుని దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలని ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత సమాజంలోని ఆపన్నులకు సహాయం చేయాలని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని పులివెందులకు చెందిన స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు మొమ్మెల రాజు గారికి స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణం కొరకై 25వేల రూపాయల విరాళాన్ని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అందించారు. రక్తం అవసరమైన వారికి రక్తాన్ని సేకరించడంలోనూ, పేద విద్యార్థులకు ఏపీఆర్జేసీ పాలిసెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం, కోవిడ్ లాంటి విపత్తుల వేళ తన టీం సహాయంతో సేవలందించడంలోనూ రాజు బృందం విశేష కృషి చేశారని రమణారెడ్డి అన్నారు.రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని పిల్లలకు ఉద్బోధించారు. రాజును దుశ్శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి సతీమణి విజయలక్ష్మి,మిత్రులు గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందము, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

## కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్న సిట్

## సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తు

## ఈ కేసులో పదో అరెస్ట్‌గా నమోదైన ఘటన

## నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న అధికారులు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# స్వర్ణ కమలాపురమే గా అభివృద్ధి సచివాలయంలో విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రారంభం

## ఎమ్మెల్యేకు అర్జీలు ఇస్తున్న మహిళలు

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి , ఆర్డీవో జాన్ ఎర్విన్





కమలాపురం **కదిలించే వార్త/ నవంబర్ 27:** ముఖ్యమంత్రి చంద్రబాబు కలలుగన్న 'స్వర్ణ ఆంధ్రప్రదేశ్' లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేస్తున్నారని అదే పట్టుదలతో స్వర్ణ కమలాపురంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి తెలిపారు. గురువారం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలోని మూడవ సచివాలయంలో విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు ముందుగా స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఇందులో ప్రజలు వివిధ రకాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు వెంటనే ఉన్నతాధికారులకు తెలిపి సమస్యలు పరిష్కరించకు దిశగా కృషి చేయాలన్నారు అంగన్వాడి సెంటర్లపై కొంతమంది అనవసర ఆరోపణ చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయనకు అర్జీ ఇచ్చారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఆవరణము జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలుగొంటున్న స్వర్ణాంధ్ర2047 రాష్ట్రం అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళుతున్నారని ఆతావాలోనే స్వర్ణ కమలాపురం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు ప్రతి ఇంటికి తాగునీరు, మెరుగైన విద్య, ఆరోగ్యం అందించడమే కాకుండా ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా కమలాపురాన్ని మోడల్ నియోజకవర్గంగా, స్వర్ణ కమలాపురంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ కలిసి సమన్వయంతో కమలాపురాని అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు ప్రజా దర్బార్ మదిరే ఇక్కడ అర్జీలు తీసుకుంటామని ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అధికారులు పనిచేస్తారని ప్రతిరోజు మీరు ఇక్కడికి వచ్చి మీ సమస్యలపై అర్జీలు ఇవ్వచ్చున్నారు వెంటనే ఇక్కడి నుంచి అధికారులకు ఆ సమస్యలు తెలిపి పరిష్కారమే దిశగా కృషి చేస్తామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపుల్ ద్వారా కమలాపురంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా పని చేస్తానన్నారు ఎవరికి ఏ సమస్య వచ్చినా ఇక్కడికి వచ్చి అజీర్ బొమ్మల ఇస్తే వాటిని స్వీకరించి పరిష్కార దిశగా అర్జులు ఇస్తారన్నారు నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య ఎలా పరిష్కరించాలి ఉద్యోగస్తులకు రైతులకు యువతకు ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలని దానిపై చర్చలు జరిపి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత తయారు చేయాలనే ముఖ్య ఉద్దేశం అన్నారు కొప్పర్తి లోనే కాకుండా కమలాపురం నియోజకవర్గ కేంద్రంలో కూడా చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు నిరుద్యోగ యువత కుటుంబం పై ఆధారపడకుండా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా తీర్చి దిద్దుతామన్నారు బంగారు కుటుంబాలుగా ఎన్నికైన వారిని ఆదుకునేందుకు ఎవరైతే ముందుకు వచ్చారో వారి సహకారంతో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తానన్నారు వీటితోపాటు పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు అవసరమైన వసతులు నూతన భవనాలు క్రీడా సామాగ్రి తదితర పార్టీ పరిష్కారం కోసం త్వరలో ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు అదేవిధంగా నీటిపారుదల ప్రాజెక్టులైనసాగర్ ప్రాజెక్టును త్వరలో పూర్తిచేస్తే కమలాపురంలో వేల ఎకరాలకు నీరు అందించిన వారమవుతామని ఆ దిశగా ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు కమలాపురం నియోజకవర్గంలో కడప ఆర్డిఓ జాన్ ఎర్విన్ స్పెషల్ ఆఫీసర్ కావడం వలన అభివృద్ధికి సంబంధించిన విషయాలపై కలెక్టర్ తో చర్చించి వాటికి అనుగుణంగా ముందుకు సాగవచ్చును అన్నారు అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి కోసం సిబ్బంది పనితీరుపై అదే విధంగా అభివృద్ధికి అవసరమైన ఏ పనులు చేపట్టాలని ప్రణాళిక బద్ధంగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేముల మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుధం..ఎంపీపీ చల్లా గంగా దేవి,

## జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి



వేముల **కదిలించే వార్త/ నవంబర్ 27:** వేముల మండలం ను ప్రతి ఒక్కరూ ఆదర్శ మండలం గా తీర్చి దిద్దటనికి సహకరించాలని ,ప్రజల ఆశయాల కు అనుగుణంగా పని చేద్దాం అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ అధ్యక్షతన,మండల సర్వసభ్య సమావేశం ను ఇంచార్జి ఎంపిడిఓ రంగయ్య అధ్వర్యంలో నిర్వహించారు,జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగా దేవి వెంకట నారాయణ, జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ,మండల సర్వ సభ్య సమావేశం లో మాట్లాడుతూ,మండలం లో అన్నీ పంచాయతీ లలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య లేకుండా చూడాలని అలాగే , అదికారులు తప్పకుండా సమయ పాలన పాటించాలని తెలిపారు.ఎంపీపీ జడ్పీటీసీ నిధుల ద్వారా బోరుబావులు ద్వారా మంచి నీరు అందిస్తున్నామని, పలు గ్రామాలలో అండర్ డ్రైనేజీ పనులను ఎంపీ నిధులు జడ్పీటీసీ నిధులతో చేపట్టామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో విద్యుద్దీపాలు పై, పారిశుధ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు, అంతేకాకుండా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలన్నారు,గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని వైద్యాధికారులు తెలిపారు.మండలం లో ఏదైనా చిన్న చిన్న పెండింగ్ పనులు ఉంటే సర్పంచ్ నిధులు నుంచి పూర్తి చేయాలని లింక్ రోడ్లకు ఇరువైపుల కంపచెట్లను తొలగించాలని తెలిపారు,అలాగే మండలం లో ఎంపీపీ నిధుల ద్వారా విది దీపాలు మంజూరు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు, వైస్ ఎంపీపీలు లీలావతి,నరసింహ రెడ్డి,ఎంపీటీసీలు మరకా మల్ రెడ్డి, బాబ్జాన్,లక్ష్మి దేవి, కో ఆప్షన్ సభ్యులు మండి మాఫీరా,డాక్టర్ శరణ్య ,ఏపియం ఆంజనేయులు,సర్పంచ్ లు , నాగేళ్ళ పార్వతమ్మ,చెన్నారెడ్డి,నాగప్ప,నిర్మల,అర్జున,అదికారులు ఉమామహేశ్వరి, ఏ ఈ అబ్దుల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి, యం ఈ ఓ రఫిక్,అరుణ్ కుమార్, నిత్యా,అదికారులు ఉన్నారు.

# శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్షించిన ఎంపీ గురుమూర్తి



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 27:** శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు%-%తిరుపతి ప్యాసింజర్, గూడూరుతిరుపతి ప్యాసింజర్, చెన్నై రేణిగుంటనెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంటగూడూరు, గూడూరు%-%రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఈ సందర్భంగా ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారముబీ 28.11.25 నుండి 04.12.25 వరకు జిల్లాలో గల అన్ని స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ తనిఖీలలో ప్రధానంగా సేఫ్టీ పరమైన అంశాలైన అగ్నిమాపక పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్పీడ్ గవర్నర్లు మరియు వాటి పనితీరుల పట్ల సమగ్రంగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. పైన తెలిపిన భద్రతాపరమైన అన్ని లోటుపాట్లను సవరణ చేసుకోవాల్సిందిగా ఇప్పటికే అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలకు నోటీసులు పంపించామనిబీ ఇప్పుడు తనిఖీలలో ఎన్ని బస్సులలో భద్రతాపరమైన పరికరాలు అమర్చుకున్నారో తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి బస్సు కు సంబంధించిన ఆన్ బోర్డ్ డయాగ్నొసిస్ కాపీలను ఆయా పాఠశాల బస్సులలో అందుబాటులో ఉంచాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు ఉప రవాణా కమిషనర్ కోరారు.

# ధృవీకరణ పత్రాలు అందజేత





తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త/ నవంబర్ 27:** నవ భారత్ సేవా సమాజ్ సంస్థ మరియు సెట్విన్ డిపార్ట్మెంట్ (ఎ.పి. ప్రభుత్వ యువజన వ్యవహారాలు) సహకారంతో తిరుపతిలోని పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ కాలనీలోని మహిళలకు ఆర్ట్ క్రాఫ్ట్ మరియు టైలరింగ్లో ఒక నెల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విభాగం తిరుపతి జిల్లా మేనేజర్ శ్రీ.మోహన్ కుమార్ గారు, నవ భారత్ సేవా సమాజ్, జనరల్ సెక్రటరీ రహమతుల్లా షరీఫ్ మరియు బ్యాంక్ తిరుపతి బ్రాంచ్ మేనేజర్ శ్రీమతి.జీవా గారు హాజరై, ఒక నెల ఉచిత ఆర్ట్ క్రాఫ్ట్ మరియు టైలరింగ్ శిక్షణ పొందిన 50 మహిళలకు విభాగంచే (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు) సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విభాగం మేనేజర్-తిరుపతి జిల్లా, మోహన్ కుమార్ గారు మాట్లాడుతూ పట్టణ పేదరికానికి కారణంగా సాధారణ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిపోవడమే అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాన్ని ఆదుకోవాలని మరియు వారి పిల్లల గొప్ప చదువులు చదివించుకోవాలని అన్నారు. నవ భారత్ సేవా సమాజ్ మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పద్మ, ఎం.సుమలత సురేఖ అలేఖ్య, మౌనిక, నాగమణి, కల్పన మరియు వివిధ ప్రాంతాల నుండి శిక్షణ పొందిన ఇతర మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం..

## సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టి పిల్లల

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి

## సానుకూల ప్రజా దృక్పథం మరింత మెరుగయ్యేలా

## అధికారుల పని తీరు ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 27:** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం వరి ధాన్యం సేకరణ, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, రియల్ టైమ్ గవర్నెన్స్, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తదితర అంశాలపై వీడియో సమావేశం ద్వారా సంబంధిత కార్యదర్శులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మహిళల పట్ల క్రైమ్ తగ్గించడంపై, పారిశుధ్యం, అన్న క్యాంటీన్ల నిర్వహణలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఆర్టీజీఎస్ లెన్స్ నుండి మాత్రమే సమీక్షలు జరగనున్న నేపథ్యంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పక్కాగా అప్లోడ్ ఉండాలని, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ నందు మరింత పురోగతి, డేటా వినియోగం ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో రక్షిత త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు, నిర్వహణతో పనిచేసేలా చూడాలని, టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా రన్నింగ్ ఉండాలని, వంటగదిలో శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పక్కాగా ఉండాలని, పిల్లల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేపట్టాలని, వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల పర్యవేక్షణ కొరకు అందుబాటులో పూర్తిగా ఏదైతే యాప్ రానున్నదో దాని ద్వారా మరింత పక్కాగా సంక్షేమ వసతి, గురుకుల పాఠశాలలను పర్యవేక్షణకు అవకాశం ఉంటుందన్నారు. మంజూరైన టాయిలెట్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని, ఎలాంటి ఫుడ్ పాయిజన్, డయేరియా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో డిఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, డిఎస్పీ మహబూబ్ భాష, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకిర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త/ నవంబర్ 27:** ప్రత్యేక గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం నగరంలోని అహుడా కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ తో కలిసి జాయింట్ కలెక్టర్ వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించాలి. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ అహుడా కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లేకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎంఐజి లేఅవుట్ లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, డిఈ రేవంత్, జేపిఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించాం

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ కు వివరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..






అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త/ నవంబర్ 27:** విజయవాడ సచివాలయంలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 కోసం సన్నాహక కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఆర్ఓ ఏ.మలోల, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసీల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏలకు ఈనెల 25వ తేదీన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ కు సంబంధించి 25.91 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 330 నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓలను నియమించడానికి ప్రతిపాదనలు వెంటనే పంపిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అందరూ బిఎల్ఓలకు ఐడి కార్డు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, టెక్నికల్ అసిస్టెంట్ శివ పాల్గొన్నారు.

## శెట్టూరు మండలం చిన్నంపల్లి జడ్పీ స్కూలు, మంగంపల్లి ఎంపిపి స్కూళ్లలో శక్తి టీం అవగాహన సదస్సు



శెట్టూరు మండలం, క్రైమ్, **కదిలించే వార్త/ నవంబర్ 27:** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా పర్యవేక్షణలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్ శక్తి టీం ఈరోజు శెట్టూరు మండలం చిన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మంగంపల్లి ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు శక్తి టీం సభ్యులు అవగాహన చేసిన అంశాలు : శక్తి యాప్ డౌన్లోడ్ మరియు యాప్ వల్ల ఉపయోగాలు స్వీయరక్షణ ఎలా పొందాలి... తద్వారా ఎలా సేఫ్ అవుతామో చైతన్యం ఆపద సమయాలలో డయల్ 100/112 సేవలు ఎలా సద్వినియోగం చేసుకోవాలి ఫోక్సో చట్టం, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు-అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, 1098 చైల్డ్ హెల్ప్ లైన్ , సోషల్ మీడియా దుష్పరిణామాలపై అవగాహన వాట్సప్ పెట్టుకోవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులు, మోసాలు గురించి మరియు ఇన్స్టాగ్రం లో రీల్ వల్ల జరిగే ప్రమాదాలు మరియు వారు తెలియని వ్యక్తులతో ఫోటో దిగితే వారు ఫోటో మర్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశముందని విద్యార్థులకు సూచనలు ఫోన్ కాల్స్ మరియు బ్యాంకుల నుండి ఫోన్ కాల్స్ మరియు గురించి తెలియపరిచిన శక్తి టీం సభ్యులు సైబర్ నేరాలు మరియు మోసాలు, డ్రగ్స్ గురించి అవగాహన సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేయాలి అని సూచించారు. లో ఉన్న నైట్ షెల్టర్ ను వినియోగించుకోవచ్చని మరియు ఆటో ఎక్కినప్పుడు డ్రైవర్ సస్పెక్టెడ్ గా వుంటే ఏవిధంగా ప్రొటెక్ట్ చేసుకోవచ్చు అని తెలియజేశారు.



## సుజాత శర్మ కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



అనంతపురం **కదిలించే వార్త/ నవంబర్ 27:** ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి గౌరవనీయులైన సుజాత శర్మ కి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి గౌరవనీయులైన సుజాత శర్మ అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్.

## ప్రజల అప్రమత్తత... మహిళల జాగ్రత్త చర్యలుతో చైన్ స్నాచింగులకు అడ్డుకట్ట

పోలీసుపరంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు చైన్ స్నాచింగ్ నిరోధక చర్యలుపై మహిళల్లో అవగాహన చేయండి

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్



అనంతపురం, క్రైమ్,**కదిలించే వార్త/ నవంబర్ 27:** జిల్లాలో చైన్ స్నాచింగ్ ఘటనలు జరుగకుండా పోలీసు పరంగా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్ని ముఖ్యంగా మహిళల్ని అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమై చైన్ స్నాచింగ్ నిరోధక చర్యలుపై మహిళల్లో అవగాహన చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో పోలీసులు నిఘా పెంచారు. వేకువజామునే ఇళ్ల బయట ప్రదేశాలు శుభ్రం చేయడం, ముగ్గులు పెట్టడం, వాకింగ్ లకు వెళ్లే మహిళలను ఆయా పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు.

### మహిళలకు పోలీసుల విజ్ఞప్తి :

బంగారు గొలుసులు, ఆభరణాలు స్పష్టంగా కనిపించకుండా జాగ్రత్తపడాలి... సెల్ ఫోన్ మాట్లాడుతూ నడవడం, వాహనం నడపడం చేయరాదు ఇది దొంగలకు లక్ష్యంగా మారే అవకాశాన్ని పెంచుతుంది సాధ్యమైనంత వరకు సీసీ కెమేరాలు ఉన్న వీధులు, మార్గాలు ఉపయోగించండి... చీకటి ఉన్న గల్లీలు, శివారు మరియు ఓంటరి ప్రాంతాలను తప్పించడం ఉత్తమం హ్యాండ్‌బ్యాగ్/పర్సును రోడ్డుకు విరుద్ధ దిశలో ధరించండి. బ్యాగ్‌ను బిగుసుగా పట్టుకోవడం మంచిది అనుమానాస్పదంగా వెంబడించే బైక్‌లు, వ్యక్తులు కనిపిస్తే వెంటనే పబ్లిక్ ప్రదేశానికి వెళ్లండి మరియు అవసరమైతే కుటుంబ సభ్యులకు మరియు సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి. ఏదైనా ఘటన జరిగితే వెంటనే డైల్ 100 / 112 కు కాల్ చేసి పరిస్థితిని పోలీసులకు తెలియజేయండి నిందితుల బైక్ రంగు, నంబర్, దుస్తులు, వ్యక్తుల సంఖ్య వంటి వివరాలను గమనించడానికి ప్రయత్నించండి.

### ప్రజలకు విజ్ఞప్తి :

నేర నియంత్రణలో పోలీసులతో కలిసి పని చేయడం ప్రతి పౌరుడి బాధ్యత. గ్రామాల, పట్టణాల పరిధిలో చైన్%-%స్నాచింగ్ ఘటనలు గమనించినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. భద్రత కోసం ఏర్పాటు చేసిన రాత్రి పర్యవేక్షణ, మొబైల్ పెట్రోలింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ మరింత బలోపేతం చేయబడింది మహిళల భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ప్రజల సహకారం మరింత అవసరం.

# రైతుల ఆదాయం పెంచడమే ధ్యేయం

వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను గుర్తించాలి..

రైతు ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన ప్రణాళిక తయారు చేయాలి

భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ మరియు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ





అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 27:** రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ధ్యేయమని, భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ మరియు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుపై వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలతో కలిసి పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ మాట్లాడుతూ వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను, లోటుపాట్లను గుర్తించాలని, రైతుల ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన తగిన ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పరిధిలో 11 శాఖలకు సంబంధించి 36 పథకాలు అమలు అవుతుండగా, వ్యవసాయ, ఉద్యాన మరియు అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పథకాల అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్.పి.ఓలు (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, వారితో నిత్యం సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం శిక్షణలు కూడా నిర్వహించాలన్నారు. ఉద్యాన శాఖ పరిధిలో మామిడి, అరటి, తదితర పంటలకు సంబంధించి 30 శాతం స్థానికంగా అమ్మకాలు, 70 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుండగా, ఉద్యాన పంటల్లో నూతన రకాలను పరిచయం చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగుపై, ఉత్పత్తి పెంచడంపై రైతులకు శిక్షణలు ఇవ్వాలన్నారు. నిదానంగా రైతులు ప్రకృతి వ్యవసాయం సాగువైపు దృష్టి సారించేలా చూడాలన్నారు. పట్టు పరిశ్రమ, పశువర్ధక శాఖ, మత్స్య శాఖ పరిధిలో కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలును చేసేందుకోసం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు సంబంధించి వ్యవసాయ, అనుబంధ శాఖలపై వివరాలను సమగ్రంగా తెలియజేశారు. జిల్లాస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రైమరీ సెక్టార్ శాఖలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడం జరుగుతోందన్నారు. పీఎం కిసాన్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, నేషనల్ మిషన్ నేచురల్ ఫామింగ్, పీఎంకృషి వికాస్ యోజన, తదితర పథకాల గురించి, జిల్లా ప్రొఫైల్ గురించి సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎంఐపిపిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, సిరికల్చర్ డిడి విజయ్ కుమార్, ఫిషరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త మల్లేశ్వరి, డ్వామా పిడి సలీమ్ భాష, డిసిఓ అరుణకుమారి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డీఆర్డీఏ పీడి శైలజ, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులకు సంబందించిన పనులను నాణ్యతతో గడువు లోపు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, **కదిలించే వార్త/ నవంబర్ 27:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులకు సంబందించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే ప్రారంభం కాని వసతి గృహాల పనులను త్వరితగతిన ప్రారంబించాలని మిగిలిన వసతి గృహాల పనుల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు నిర్దేశించిన గడువులోపు పంపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాల అబివృద్దికి ప్రత్యేక దృష్టి సారించిందని, కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన అన్ని మరమ్మత్తుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని వాటిని ప్రణాళికాబద్దంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు మరమ్మత్తులను గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలనీ శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ( డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, మన జిల్లాలో అన్ని వసతి గృహాల్లోని, అవసరమైన మరమ్మత్తులు మరుగుదొడ్ల రిపేర్లు , అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి మరమ్మత్తులు పనులను నాణ్యతగా ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం మెటీరియల్ వాడరాదని సంబంధిత అధికారులను,ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సదరు మరమ్మత్తుల పనులను పురోగతిని, నాణ్యతను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే అని అన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి సంబందిత బిల్లులను ట్రెజరీలకు సమర్పించాలన్నారు. అలాగే కొన్ని బిల్లులను సి.ఎస్.ఆర్ మరియు డి.ఎం.ఎఫ్ ల ద్వారా మంజూరు చేస్తామన్నారు. అలాగే ఇంకా పనులు ప్రారంభం కానీ వాటికీ త్వరగా టెండర్ల ద్వారా పిలిచి సంబంధిత పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు రానున్న రోజుల్లో నైరుతి ఋతుపవనాల కారణంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల జారీ చేసిన నేపథ్యంలో సంఘీక సంక్షేమ శాఖ వసతి గృహాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బి సి సంక్షేమ అధికారి భరత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖా అధికారి రాజా సోము, జిల్లా కో-ఆర్డినేషన్ అధికారి పద్మజ, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ జయ కుమార్, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మీరే పార్టీకి మూల స్తంభాలు.. మరింత కష్టపడి పని చేయండి

క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

ఎమ్మెల్యే దగ్గుపాటికి అభినందనలు తెలిపిన సభ్యులు

భవిష్యత్ కార్యాచరణ పై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే



అనంతపురం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులే.... పార్టీకి మూల స్తంభాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎంపికై ప్రమాణ స్వీకారం చేసిన నగరంలోని 3క్లస్టర్ ఇంచార్జ్ దలవాయి రమాదేవి, కో క్లస్టర్, యూనిట్, కో యూనిట్, బూత్ కమిటీ సభ్యులు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. వారికి పదవులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లస్టర్ దలవాయి రమాదేవి, కో క్లస్టర్ శ్రీనివాసులు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, యూనిట్ ఇంచార్జులు చరిత, సల్మాన్, లక్ష్మీదేవి, దలవాయి వెంకటేష్, కన్వీనర్లు సరళ, సత్యరంగయ్య, నూరుల్లా, వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఇప్పటివరకు మీ కష్టం వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇకపై మరింత బాధ్యతగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎక్కడా ఇబ్బంది పడకూడదని.. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, బూత్ కన్వీనర్లు, కో బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.


## గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలు ఎప్పుడైనా పట్టించుకున్నారా

వైసీపీ పాలనలో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కు పోయింది

గ్రీవెన్స్ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు

అర్బన్ టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం

ప్రతి సమస్యకు పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నామన్న ఎమ్మెల్యే




అనంతపురం,**కదిలించే వార్త/ నవంబర్ 27:** గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు సమస్యలు వస్తే.. ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి ఉండేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులతో కలిసి ప్రజలతో పాటు కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యను ఓపిగ్గా విని సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీతనంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యేలే స్వయంగా గ్రీవెన్స్ నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. ఇప్పటి వరకు అర్బన్ నియోజకవర్గంలో 600కు పైగా అర్జీలు వచ్చాయన్నారు. వీటిలో ఇప్పటికే 450పరిష్కారించామన్నారు. కొన్ని సమస్యలు దీర్ఘకాలికంగాను, మరికొన్ని కోర్టు పరిధిలో ఉన్న ఉండటంతో కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. వీటికి కూడా త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. అర్జీదారులు ఇచ్చిన సమస్యలను సంబంధిత శాఖలకు పంపి.. అవి పరిష్కరించే విధంగా చూస్తున్నామని.. ఇందుకు సంబంధించిన వివరాలను కూడా వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో ఏదైనా సమస్య వస్తే సచివాలయం అర్జీ ఇవ్వడం తప్ప నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందని..ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయని.. వచ్చే మార్చి నుంచి కీలకమైన ప్రాజెక్టులన్నీ పట్టాలెక్కుతాయన్నారు. అనంతపురం నగర మేయర్ చేసిన వ్యాఖ్యల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏరోజైనా మీరు వసీం తన సొంత డివిజన్ లో ప్రజలతో సమావేశం నిర్వహించారా అని ప్రశ్నించారు. అంకుల్ ఇస్తున్న స్క్రిప్ చదవడం తప్ప నగర ప్రజలకు ఏమైనా చేసావా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎల్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం ఉండాలి



పుట్టపర్తి కలెక్టరేట్, **కదిలించే వార్త/ నవంబర్ 27:** జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ, సంక్షేమ మరియు గురుకుల వసతి గృహాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గారు.. పుట్టపర్తి కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పాల్గొన్నారు. విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలపై ఎంతో శ్రద్ధ చూపుతోంది. వసతి గృహాలలో నాణ్యమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్యం బాగా ఉండేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లా నందలి మున్సిపాలిటీలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ చేయాలన్నారు. ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మత్తు లాంటి డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని కళాశాలలు పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి విద్యా సంస్థలో మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని, ఇందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యాశాఖ అధికారులు సమన్వయంగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజాసానుకుల అవగాహనను పెంచేందుకు కూడా ఆయా శాఖల అధికారులు నిర్దేశిత లక్ష్యం మేరకు పనిచేయాలని సూచించారు. అనంతరం డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఆర్టిజిఎస్, స్వామిత్వ కార్యక్రమాలు అమలుపై కూడా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి మరో కీలక అడుగు

ధర్మవరం విద్యార్థులకు సత్య కుమార్ యాదవ్ 'వేతన సేవ'.

ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణం కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ నిస్వార్థ నిర్ణయం.

పదవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజులన్నీ స్వయంగా భరిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్


ధర్మవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నుండి పెద్ద సహాయం

1800 మంది విద్యార్థులకు రూ. 2.34 లక్షల పరీక్షా ఫీజులు ు మంత్రిగారి వ్యక్తిగత వేతనంతో చెల్లింపు



ధర్మవరం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా చేయాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య %డ% వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక ముఖ్యమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 1800 మంది 10వ తరగతి విద్యార్థుల %బూాజ% పబ్లిక్ పరీక్షా ఫీజును పూర్తిగా తన వ్యక్తిగత నెలజీతం నుంచే భరించనున్నట్లు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించారు. మొత్తం రూ. 2,34,000ను విద్యార్థుల పరీక్షా ఫీజుల కోసం సమర్పిస్తూ, విద్యా ప్రోత్సాహానికి ఆయన ఎంత ప్రాధాన్యం ఇస్తారో మరోసారి ప్రజలకు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఐ.ఏ.ఎస్. కి అధికారిక లేఖను పంపారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల వివరాలు, పరీక్షా ఫీజులను జమ చేయాల్సిన ప్రభుత్వ బ్యాంకు ఖాతా సమాచారం, అలాగే తుది ధృవీకరించిన పరీక్షా ఫీజు మొత్తాన్ని వెంటనే అందించాలని లేఖలో కోరుతూ, ఎలాంటి ఆలస్యం లేకుండా విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం చేరేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. మంత్రి గారి ఈ నిర్ణయం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఉపశమనం కలిగించనుంది. చదువులో ఉన్నత లక్ష్యాలు సాధించాలనే విద్యార్థుల ఆశయాలకు ఇది మరింత బలాన్నిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణానికి అండగా నిలబడాలనే తపనతో సత్య కుమార్ యాదవ్ తీసుకున్న ఈ చర్య, ధర్మవరం నియోజకవర్గంలోని విద్యాభివృద్ధి, సామాజిక సేవ మరియు ప్రజాసంక్షేమ లక్ష్యాలకు మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది.

## సవితమ్మను మర్యాదపూర్వకంగా
# కలిసిన పెరిక కార్పొరేషన్ చైర్మన్



**కదిలించే వార్త/ నవంబర్ 27:** తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరాజు (భద్రి), పెరిక సామాజిక వర్గీయులు. పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశమిచ్చినందుకు మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపిన వనపర్తి వీరభద్రరాజు. సీఎం చంద్రబాబు లక్ష్యాలను, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పెరిక కార్పొరేషన్ చైర్మన్ కు కూటమి నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చూసిన మంత్రి సవితమ్మ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి తదితరులు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో
## కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే ను పర్యవేక్షించిన స్టేట్ టీమ్
### డా. ఉషారాణి బృందం.





అనంతపురం, వైద్యం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరుగుతున్న లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపు ను అనంతపురం జిల్లా లో పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర పర్యవేక్షులు గా శాంపిల్ సర్వే టీమ్ డా.ఉషారాణి ,డి యల్ టీ ఓ గుంటూరు, డి పి యం ఓ సంజీవరెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు, అశోక్ కుమార్ , రెండవ రోజు అనంతపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఇందిరాగాంధీ నగర్,అదిమూర్తి నగర్,వినాయక నగర్ పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటా సర్వే ను పర్యవేక్షించడం జరిగింది . ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి డాక్టర్ఉషారాణి , డి యల్ టి ఓ డాక్టర్ జయలక్ష్మి ,పలు సూచనలు చేశారు ముఖ్యంగా సర్వే నిర్వహించు సమయం లో ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేయాలని సూచించారు అలాగే కాళ్ళు, చేతులు తిమ్మర్లుఉన్న లేదా అనుమానిత స్పర్శ లేని మచ్చలు ఉన్న చో వారిని గుర్తించి వెంటనే సంబంధిత ఆసుపత్రికి పంపాలని ఆదేశించారు కుష్టు వ్యాధి పట్ల భయపడవలసిన అవసరం లేదని, అదే సమయంలో కుష్టు సోకిన వారు చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే నరాలకు సోకి. అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు కావున ప్రజలందరికీ కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు ,ఎయిడ్స్ టీబి నివారణ అధికారి డాక్టర్ జయలక్ష్మి స్థానిక వైద్య సిబ్బంది డా.గంగాధర్ రెడ్డి, , పీఎంఓ నాగన్న. ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

## పుట్టపర్తి నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు
## ఈనెల 28న పుట్టపర్తిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో
## ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నిర్వహించే ప్రజా గ్రీవెన్స్
## సందర్భంగా ముఖ్య సమాచారం, ప్రత్యేక ఆహ్వానం.
### 28 న పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గ్రీవెన్స్



పుట్టపర్తి, **కదిలించే వార్త/ నవంబర్ 27:** పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఉదయం 10.30 గంటలకు ప్రజా గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. ప్రజా గ్రీవెన్స్ కు నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఎమ్మెల్యే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వాధికారులు పోలీస్, రెవిన్యూ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి ,అగ్రికల్చర్ ,విద్యుత్ , విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి ,డిఆర్డిఏ వెలుగు, డ్వామా ,మున్సిపల్ , ఉద్యానవన పశుసంవర్ధక శాఖ తో పాటు ఇతర శాఖ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్వో సంతోష్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులతో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కు తమ సమస్యలు విన్నవించుకొని మీ సమస్యలకు పరిష్కారం పొందాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజవర్గ ప్రజలను కోరారు. దయచేసి ఎంఎల్ఏ నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల కన్వీనర్లు, కూటమి పార్టీల కుటుంబ సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పీ ఆర్వో సంతోష్ రెడ్డి కోరారు

## రిటైర్డ్ రిటైర్డ్ టీచర్ వెంకటరమణప్ప ని
## పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : ఓడి చెరువు,నల్లమాడ మండలాల్లో సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న రిటైర్డ్ రిటైర్డ్ టీచర్ వెంకటరమణప్ప ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. ఆయన ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రైతుల సంక్షేమం కోసమే మీ కోసం మన మంచి ప్రభుత్వం
### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




ఒడి చెరువు మండలం,**కదిలించే వార్త/ నవంబర్ 27:** ఒడి చెరువు మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డబురువారిపల్లిలో నిర్వహించిన రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అన్నదాతలకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ద్వారా ఏటా రూ.20 వేలు మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుతలగా ఒక్కొక్క రైతుకు రూ. 14 వేల చొప్పున ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.

## ఆకుల వెంకటమ్మ ఇటీవల మృతి చెందడంతో గురువారం
## నిర్వహించిన దినకర్మ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కదిరి మండలం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** కదిరి మండలం కొండమనాయుని పాల్యంలో ఆకుల వెంకటమ్మ ఇటీవల మృతి చెందడంతో గురువారం నిర్వహించిన దినకర్మ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. మృతురాలు వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటమ్మ కుమారులు శ్రీనివాస్ ,కొత్తచెరువు మండల ఉపాధి హామీ ఏపీఓ సూర్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14 నుంచి ఉచిత సివిల్స్ కోచింగ్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

100 మందికి ఉచిత శిక్షణతో పాటు వసతి

వచ్చే నెల 3 వరకూ దరఖాస్తుల స్వీకరణ

7న అర్హత పరీక్ష నిర్వహణ .... 11న ఫలితాలు వెల్లడి

గతేడాది శిక్షణ పొందిన వారూ అర్హులే : మంత్రి సవిత



విజయవాడ/అమరావతి, **కదిలించే వార్త/ నవంబర్ 27:** విజయవాడ/అమరావతి : బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంతో, బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీ నుంచి ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ అందజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కోసం తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీసీ బిడ్డల ఉన్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండో విడత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వంద మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా గొల్లపూడి బీసీ భవన్ లో ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ దరఖాస్తుల స్వీరించనున్నామని, ఏడో తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. 11వ తేదీన అర్హత పరీక్ష ఉత్తీర్ణతా ఫలితాలు ప్రకటించి, 14వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభిచనున్నట్లు వెల్లడించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు12 వ తేదీన గొల్లపూడిలోని బీసీ భవన్ లో రిపోర్టు చేయాలని తెలిపారు. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన బీసీ అభ్యర్థులు ఉచిత సివిల్స్ శిక్షణకు అర్హులన్నారు. గతేడాది ఉచిత శిక్షణ పొందిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవొచ్చునని తెలిపారు. ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

### ఎస్సీ, ఎస్టీలకూ అవకాశం

బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణకు బీసీ అభ్యర్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకూ అవకాశమిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. 100 సీట్లలో బీసీలకు 66 సీట్లు, ఎస్సీలకు 20, ఎస్టీలకు 14 సీట్లు కేటాయిస్తున్నామన్నారు. మహిళలకు 34 శాతం రిజర్వేషన్లు అమలుచేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్ రామచంద్రరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గాయపడి చికిత్స పొందుతున్న కాసే మోహన్ ను
## పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం,**కదిలించే వార్త/ నవంబర్ 27:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఓడీసీ మండలం బత్తినపల్లి కాసే మోహన్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అక్కడే ఉన్న వికలాంగురాలు సుజాతను పరామర్శించి ధైర్యం చెప్పి పెన్షన్ మంజూరు అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు.


## రూ.60 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులను
## పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి నియోజవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజవర్గం నల్లమాడ మండలం చౌటకుంటపల్లిలో కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో రూ.60 లక్షలతో చేపట్టిన తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. కొన్ని ఏళ్లుగా నిర్మాణానికి నోచుకొని చౌటకుంట పల్లి రోడ్డుకు మోక్షం కలిగించిన ప్రస్తుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చౌటకుంట పల్లి గ్రామస్తులు.

## నరసింహారెడ్డి కుమార్తె రేవతి వెడ్స్ రాఘవేందర్ రెడ్డి
## వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి నియోజకవర్గం,**కదిలించే వార్త/ నవంబర్ 27:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం :ఓడి చెరువు మండలం మల్లెవాండ్లపల్లిలో టిడిపి సీనియర్ కార్యకర్త నరసింహారెడ్డి కుమార్తె రేవతి వెడ్స్ రాఘవేందర్ రెడ్డి వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి విచ్చేసిన నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులను కార్యకర్తలను అక్కడికి విచ్చేసిన బంధువులు మిత్రులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన
## పలువురు బాధితులను పరామర్శించిన
### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి నియోజకవర్గం, **కదిలించే వార్త/ నవంబర్ 27:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : ఓడి చెరువు మండలం బత్తిని పల్లిలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన పలువురు బాధితులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. బత్తిన పల్లి గ్రామానికి గురువారం విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్డిటి పాఠశాలలో వైద్య పరీక్షలు పొందుతున్న బాధితులను పరామర్శించారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను అక్కడున్న డాక్టర్లు భానుప్రకాష్ ,కమల్ రోహిత్ లను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఎవరికి ఎలాంటి హాని లేదని వైద్యులు వివరించారు.

# ఏఐ ఉచ్చులో...

లున్నాయా? అని ఆశ్చర్యపోయేలా చేస్తుంది అరణ్య సహాయ్ సినిమా... 'హ్యూమన్స్ ఇన్ ద లూప్'. ఇప్పటికే అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంటూ, ఆస్కార్ బరిలో దూసుకుపోతున్న ఈ చిత్రం మూలాలు ఝూర?ఒడ్‌లోని ఒక ఆదివాసీ గ్రామంలో ఉన్నాయి. ఒరాన్ తెగకు చెందిన నెహ్మా రాంచీ నివాసితో కొన్నేళ్లు సహజీవనం చేసి విడిపోతుంది. పన్నెండేళ్ల కూతురు ధాను, ఏడాది కొడుకు గుంటులను తీసుకుని పుట్టి పెరిగిన పల్లెకు తిరిగొస్తుంది. అనివార్యమైన పరిస్థితుల్లో నేహ్మా స్థానిక డేటా- లేబులింగ్ కేంద్రంలో ఉద్యోగంలో చేరుతుంది. కొత్త పని నేర్చుకునే ప్రయత్నంలో ఒంటరి తల్లి, అడవి బడిలో ఇమడలేని పట్నవాసి కూతురు... వారిద్దరి సంఘర్షణ కథను సహజంగా నడిపిస్తుంది. ఏఐ వ్యవస్థలకు శిక్షణ ఇచ్చేందుకు ఫొటోలు, వీడియోలను లేబుల్ చేయడం నెహ్మా పని. కృత్రిమ మేధస్సుకు, తన సహజ జ్ఞానానికి మధ్య అంతరాలను ఆమె గ్రహిస్తుంది. గొంగళిపురుగును చీడపురుగుగా నేహ్మా లేబుల్ చేయదు. అందుకు పర్యవేక్షకురాలు అల్కా నిలదీస్తుంది. 'అది చీడపురుగు కాదు. ఆకులో కుళ్లిపోయిన భాగాన్నే తిని, మొక్కను ఆరోగ్యంగా ఉంచుతుంది, ఏఐ పిల్లల లాంటిది. తప్పుగా నేర్పితే, తప్పే నేర్చుకుంటుంది' అని నేహ్మా బదులిస్తుంది. 'క్లయింట్ దాన్ని చీడపురుగు అంటే, అది చీడపురుగే. లేబులింగ్ చేయడమే నీ పని. బుర్రను ఎక్కువగా వాడకు' అని అల్కా కోప్పడుతుంది. వాస్తవానికి తాము చేస్తున్న పని పర్యవసానాలేంటో, ఈ డేటా లేబులింగ్‌ని ఎవరు ఎలా వాడుతున్నారో ఆమెకీ తెలియదు. మానవ సహజ జ్ఞానాన్ని తోసిపుచ్చి, మనకు తెలియకుండానే మెడచుట్టూ ఏఐ ఉచ్చును మనమే ఎలా బిగించుకుంటున్నామో ఈ చిన్న సంభాషణ సూచిస్తుంది. అడవి బడికి అలవాటుపడటానికి ధాను పడే సంఘర్షణను ఎంతో సున్నితంగా చిత్రించారు. కూతురికి అడవి రహస్యాలను, ప్రకృతి జ్ఞానాన్ని నేర్పాలని నేహ్మా తపనపడుతుంటే, ఆమె భర్త రాంచీకి తీసుకువెళ్లాలని ప్రయత్నిస్తుంటాడు. ధాను తమ్ముడితో సహా అమ్మనుంచి, అడవినుంచి పారిపోవాలనుకుంటుంది. తల్లీబిడ్డలను తిరిగి కలుపుతుంది నేహ్మా చిన్నప్పటి నేస్తం ముళ్లపంది. కందమూలాలను తవ్వుకు రావడం, ముళ్లపంది నడిచిన దారులు గుర్తించడం... లాంటి చిన్న చిన్న అంశాలను కూడా కథనంలో అద్భుతంగా భాగం చేశారు. గుంటు తొలి అడుగులు వేయడం... ఏఐకి పాఠంలా మారుతుంది. సర్వత్రా చర్చనీయాంశమైన ఏఐ నిర్మాణంలో మన దేశంలోని మారుమూల పల్లెల్లోని సామాన్య మహిళా ఉద్యోగుల అనామక పాత్ర ఏంటో

## న్యాయస్థానం ఎదుట రాజకీయ ప్రదర్శన..
# జగన్ కొత్త రాజకీయ నాటకం దేనికి?



అక్రమాస్తుల కేసులో ముద్దాయిగా సీబీఐ కోర్టుకు హాజరయ్యే సందర్భాన్ని కూడా రాజకీయ ప్రదర్శనగా మలుచుకోవడం జగన్ మోహన్ రెడ్డికి తప్ప, దేశ చరిత్రలో ఎవరికి సాధ్యం కాదేమో.. న్యాయస్థానం ఎదుట గౌరవ ప్రదమైన హాజరు కావాల్సిన చోట, ర్యాలీలు, నినాదాలు, అనుచరుల గుంపులతో హడావుడి చేస్తూ బలప్రదర్శనకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర సంకేతం. ఆర్థిక నేరారో పణలతో కోర్టు ఎదుట నిలవడం కన్నా, దాన్ని విజయ యాత్రగా మార్చే ప్రయత్నం.. ఇది న్యాయవ్యవస్థను ప్రభావితం చేసే ప్రమాదకర రాజకీయ సంస్కృతిని సూచిస్తోంది.

### రూపాయి ఎందుకు బలహీనపడుతోంది? అంతర్జాతీయంగా డాలర్ సంబంధంలో పూర్తి విశ్లేషణ..

సీబీఐ కోర్టులో హాజరయ్యేందుకు బేగంపేట విమానాశ్రయంలో జగన్ కాలుపెట్టిన దగ్గర నుంచి కోర్టుకు వచ్చే దారుల్లో ముందుగానే జన సమీకరణతో బలప్రదర్శనకు దిగారు.. భారీ ఫ్లెక్సీలు, కటౌట్లతో సామాన్య ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలిగేలా ఎక్కడికక్కడ రోడ్లపై దుకాణాల ముందు కార్లు, ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేశారు. సీబీఐ కోర్టు వద్ద న్యాయవాదులు కాని వ్యక్తులు గుమిగూడి జై జగన్ అంటూ నినాదాలు చేయడం, కోర్ట్ ఆవరణలో తన అనుచరులు రప్పా, రప్పా అంటూ రచ్చ చేయడం, ఫ్లెక్సీలు ప్రదర్శించడం ప్రజా స్వామ్యంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం.

### హెూమ్ మేకర్స్..వర్కింగ్ విమెన్.. సమాన బాధ్యతలకు గుర్తింపు ఎవరికీ?

### మరోసారి కోర్టుకు పిలవకుండా ఉండాలని..

ఆర్థిక నేరగాడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్ పై మొత్తంగా 11 సీబీఐ, 9 ఈడీ కేసులను తన నెత్తిన మోస్తున్నారు. సుమారు రూ.43 వేల కోట్ల విలువైన అక్ర మాస్తులను పోగేసుకున్నారని సీబీఐ ప్రాథమిక విచారణలో వెల్లడి అయి నేరాభియోగాలను ఎదుర్కొంటున్నారు. యావజ్జీవ శిక్షపడే అవకాశమున్నంత తీవ్రమైన కేసుల్లో నిందితుడైన జగన్, వాయిదాల మీద వాయిదాలతో కాలాన్ని నెట్టుకొస్తున్నారు. గతంలో ఈ కేసులో జగన్‌ను సీబీఐ 2012 మే 27న అరెస్టు చేసింది. సుమారు 16 నెలలు ఆయన జైలు జీవితం గడిపారు. 2013 సెప్టెంబరు 23న ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేయగా అప్పటి నుండి ఈ కేసుల్లో ఆయన బెయిల్‌పై ఉన్నారు. గత ఆరేళ్లుగా ట్రయల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలని చెబితే రకరకాల కారణాలు చెబుతూ హాజరు నుంచి మినహాయింపు కావాలని మెమో దాఖలు చేస్తున్నారు. కానీ సీబీఐ అందుకు అంగీకరించక పోవడంతో మరో మార్గం లేక ప్రత్యక్షంగా న్యాయస్థానంలో హాజరవుతానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆరేళ్ల తర్వాత జగన్ సీబీఐ కోర్టు ఎదుట ఊరేగింపుగా హాజరయ్యారు. అయితే ఆయనను మరోసారి కోర్టు పిలవకుండా ఉండటానికి న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తేవడం కోసం స్వరాష్ట్రం నుంచి జనాన్ని పోగేసి హైదరాబాద్‌లో హడావిడి సృష్టించి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొనే ఎత్తుగడగా అర్థం అవుతుంది.

### ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలు.. శాస్త్రీయ దృక్పథం అవసరం!

### న్యాయస్థానాన్ని రాజకీయ వేదిక చేసుకుని..

న్యాయస్థానం అనేది గౌరవం, ప్రశాంతత, న్యాయం నిలువ ఉండాల్సిన ప్రదేశం. అక్కడ రాజకీయ ర్యాలీలు, గుంపులు నినాదాలు ఇవన్నీ కోర్టు స్వతంత్రతను దెబ్బతీసే ప్రయత్నాలు.. జగన్ ఒక కేసులో ముద్దాయిగా కోర్టుకు రావడం ఒక న్యాయపరమైన బాధ్యత మాత్రమే. దాన్ని ప్రజల ఎదుట విజయ యాత్రలా చూపించడం, చట్ట విరుద్ధం. తనపై డజన్ల కొద్దీ అవినీతి కేసులు ఉన్నా నేను రాజకీయ బలం ఉన్న నాయకుడిగా చూపించే ప్రయత్నం చెయ్యడం ఇది ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. అయితే ఈ బల ప్రదర్శనను కోర్టులు చూస్తూ ఉండటం బాధాకరం. ఒక ముద్దాయిగా వచ్చిన నాయకుడి కోసం నినాదాలు చేస్తూ న్యాయస్థానాన్ని రాజకీయ వేదికగా మార్చే సంస్కృతిని కోర్టు అడ్డుకో వాల్సింది! జగన్ సైతం న్యాయ వ్యవస్థను గౌరవిస్తే, కోర్టుకు సాదాసీదాగా రావాలి.. కానీ జనాన్ని వెంటే సుకుని బలప్రదర్శన చేయాల్సింది కాదు. ఆయన చేస్తున్న బలప్రదర్శనలు ఎందుకో, ఎవరి కోసమో ప్రజలు తెలుసుకోలేనంత అమాయకులు మాత్రం కాదు.

### గాంధీ కల.. అంబేడ్కర్ కలం.. మన స్వేచ్ఛా శిల్పం!

### సుప్రీంకోర్టు ఆదేశాలనే పట్టించుకోరా?

జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యానికి కారణాలేంటని సీబీఐని అనేక సార్లు సుప్రీంకోర్టు నిగ్గ దీసినా ఆ కేసులు విచారణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా సాగుతున్నది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని చెప్పిన తీర్పులు ఎందుకు బుట్టదాఖలు అవుతున్నాయి? చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాల్సింది ఎవరు? ప్రజా ధనాన్ని దోచుకుతిన్న ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి చెయ్యాలన్న సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలకే పట్టించుకోకపోతే, ఇక ప్రజాధనానికి దిక్కెవ్వరు?

## ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలు..
# శాస్త్రీయ దృక్పథం అవసరం!

ప్రస్తుత సమాజంలో, విద్యా స్థాయి పెరిగినా, సాంకేతికత అభివృద్ధి అయినా ఇంకా కొన్ని ఆధునిక మూఢ నమ్మకాలు సమాజంలో ఉన్నాయి. ఇవి వ్యక్తుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూప డమే కాకుండా, అభివృద్ధికి కూడా అడ్డు వస్తున్నాయి. నేటికి చాలా మంది తమ జీవితంలోని ముఖ్య నిర్ణయాలను రాశి ఫలాల ఆధారంగా తీసుకుంటారు. ఇక కీలకమైన విషయాల్లోనైతే చెప్పాల్సిన అవసరం లేదు. నమ్మకం, మూఢ నమ్మకం మధ్యన ఉన్న తేడా 'ప్రశ్నించకుండా అనుసరించే నమ్మకం అంధ విశ్వాసం'. ఏదైనా, విశ్వాసం పేరిట చెప్పిన దాన్ని ధ్రువీకరిం చటానికి ఇష్టపడనప్పుడు అది ప్రమాదకరంగా మారుతుంది. ఈ మూఢ నమ్మకాలు ఒక్క హిందూ మతంలోనే కాకుండా ప్రపంచంలోని ప్రతి మతంలో, ప్రతి సంస్కృతిలో ఉంటాయి. తెలియని విషయాలపై భయం, అపోహలు, సంప్రదాయాలు, పాత నమ్మకాలు ఏ మతానికైనా సహజంగా చేరతాయి. అయితే భారత దేశంలో హిందూ మతం ఎక్కువగా ఉండటం, ఇది చాలా పురాతన మతం కావడం వల్ల ఇక్కడి ఆచారాలు, విశ్వాసాలు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం, జానపద సంప్రదాయాలు, అన్నిటిలోనూ ఇటువంటి అపోహలు ఉన్నాయి. అంటే మూఢ నమ్మకం మతానికి సంబంధించినది కాదు. ప్రజలు ఈ మూఢనమ్మకాల నుంచి బయటపడటానికి ప్రధానంగా అవసరమైనది అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచనా విధానం. ఏ విషయం జరిగినా అది ఎందుకు జరిగింది, దానికి నిజమైన కారణం ఏమిటి? అనేది తెలుసుకోవాలనే కుతూహలం పెరిగితే ఈ అపోహలు తగ్గి పోతాయి. భయం, అనుమానం, తెలియని విషయాలపై నమ్మకం, ఇవే మూఢనమ్మకాల బలమైన ఆధారాలు.. కనుక వాటిని తొలగించడానికి విద్య, అనుభవం, లాజికల్‌గా ఆలోచించే అలవాటు చాలా ముఖ్యం. ఒక నమ్మకాన్ని ప్రశ్నించడంలో తప్పేం లేదనే భావన పెరిగినప్పుడు, వాస్తవం ఏమిటో తెలుసుకున్నప్పుడు మనసు విశ్వసనీయమైన



# ఎన్టీఆర్- నీల్.. అసలు డౌట్ తీరేదెప్పుడు?



టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో హై యాక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతున్న విషయం తెలిసిందే. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ తో తెరకెక్కుతున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. జూన్ లో రెగ్యులర్ షూటింగ్ మొదలు కాగా.. అప్పటి నుంచి గ్యాప్ లేకుండా చిత్రీకరణను నిర్వహిస్తున్నారు మేకర్స్. ఆ మధ్యకు ఎన్టీఆర్ కు చిన్న గాయవ్వడం వల్ల బ్రేక్ ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ షూటింగ్ ను జరుపుతున్నారు. కొత్త షెడ్యూల్ కోసం ఆఫ్రికా వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. అక్కడ భారీ సీన్స్ ను షూట్ చేయనున్నారట. అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రశాంత్ నీల్- ఎన్టీఆర్ కాంబినేషన్ లో అదిరిపోయే అవుట్ పుట్ వస్తుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ గా మూవీ నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. సినిమా అప్డేట్స్ కోసం కూడా ఈగర్ గా ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అందులో ముఖ్యంగా టైటిల్ కోసం. ఎందుకంటే డ్రాగన్ అనే పేరును మేకర్స్ ఫిక్స్ చేశారని ఇప్పటికే అంతా ఫిక్స్ అయ్యారు. తొలుత సినీ వర్గాల్లో టాక్ వినిపించినా.. ఆ తర్వాత ఓ కార్యక్రమంలో రాజమౌళి డ్రాగన్ పేరు చెబుతూనే మూవీ కోసం మాట్లాడారు. దీంతో అంతా అదే ఫిక్స్ అయిందని కంప్లీట్ గా డిసైడ్ అయిపోయారు. దానికి తోడు టైటిల్ పవర్ ఫుల్ గా ఉండడంతో.. ఆడియన్స్ అందరినీ ఆకట్టుకుంది. మంచి బజ్ కూడా క్రియేట్ చేసింది. కానీ ఇప్పుడు డ్రాగన్ టైటిల్ ఫిక్స్ చేయలేదని ఆ నిర్మాత రవిశంకర్ తెలిపారు. చాలా పేర్లు తమ పరిశీలనలో ఉన్నాయని, తాము పరిశీలిస్తున్న కొన్ని టైటిల్స్ లో డ్రాగన్ ఒకటి మాత్రమే అని ఆయన వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ఓ ఈవెంట్ ను నిర్వహించి టైటిల్ ను రివీల్ చేస్తామని తెలిపారు. దీంతో ఇప్పుడు తారక్- నీల్ మూవీ టైటిల్ డ్రాగన్ ఫిక్స్ కాకపోవడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ కాస్త డిస్సపాయింట్ అవుతున్నారు. అయితే కొత్త టైటిల్ ఏంటో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. ఇప్పుడు ఎలాంటి పవర్ ఫుల్ టైటిల్ ను పెడుతున్నారో మేకర్స్ కే తెలియాలి. ముఖ్యంగా ఇప్పుడు డ్రాగన్ కాకుండా వేరే పేరు ఫిక్స్ చేస్తే.. ఆడియన్స్ లో అంతే రేంజ్ లో హీట్ క్రియేట్ అవుతుందో లేదో చూడాలి.

# తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే..

సూపర్ స్టార్ రజినీకాంత్ స్పీడ్ చూస్తుంటే కుర్ర హీరోలు కూడా ఆశ్చర్యపోవాల్సిందే. కూలీ, జైలర్ 2 సినిమాలు లైన్లో ఉండగానే మరో భారీ సినిమాను పట్టాలెక్కిస్తున్నారు. అయితే ఈసారి రజినీ సినిమా అనగానే డైరెక్టర్ ఎవరు అనే దానికంటే, అందులో నటిస్తున్న ఒక నటి పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మార్మోగిపోతోంది. ఆమె ఎంట్రీతో ఈ ప్రాజెక్ట్ వేల్యూ అమాంతం పెరిగిపోయింది. కేవలం గ్లామర్ కోసం కాకుండా, నటనకు ఆస్కారం ఉంటే తప్ప ఓకే చెప్పని ఆ భామ, తలైవా సినిమాకు సై అనడం ఇప్పుడు హాట్ టాపిక్. %ూశ్రీంశీ =ఘుం% - ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్లకు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. అందుకే మన 'న్యాచురల్ బ్యూటీ' సాయి పల్లవి పెద్ద హీరోల సినిమాలను చాలాసార్లు సున్నితంగా తిరస్కరించారు. గతంలో ఒక పెద్ద హీరో ఆఫర్ ను కూడా ఆమె వద్దన్న విషయం తెలిసిందే. అలాంటిది ఇప్పుడు రజినీకాంత్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంటే.. అందులో కంటెంట్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు విషయానికొస్తే.. రజినీకాంత్ 173వ సినిమాకు 'పార్కింగ్' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పుడు అఫీషియల్ గా కన్ఫర్మ్ అయిన విషయం ఏంటంటే.. ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో సాయి పల్లవి ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చాలా కాలం తర్వాత ఒక బిగ్ స్టార్ సినిమాలో ఆమె కనిపించబోతుండటం విశేషం. ఆమెతో పాటు వెర్సటైల్ యాక్టర్ కదిర్ కూడా ఈ సినిమాలో భాగం కానున్నాడు. పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? ఈ సినిమా కథపై కూడా ఇండస్ట్రీలో ఒక క్లారిటీ వచ్చింది. గతంలో డైరెక్టర్ శింబుకు చెప్పిన కథతోనే రజినీతో తీస్తున్నారని రూమర్స్ వచ్చాయి. కానీ అది నిజం కాదని, తలైవా ఇమేజ్ కు తగ్గట్టుగా ఇది పూర్తిగా కొత్త కథ అని తెలిసింది. ఇక ఈ సినిమాకు మ్యూజికల్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. రజినీ అనిరుధ్ కాంబో అంటే బాక్సాఫీస్ షేక్ అవ్వాల్సిందే. సాయి పల్లవి ఈ ప్రాజెక్ట్ ఒప్పుకుందంటే, కచ్చితంగా ఆమె పాత్రకు కథలో ఎంతో బలం ఉండి ఉంటుంది. కేవలం పాటలు, డ్యాన్సుల కోసమే అయితే ఆమె ఎప్పుడో స్టార్ హీరోల పక్కన కమర్షియల్ సినిమాలు చేసేది. కానీ కంటెంట్ ను బలంగా నమ్మే ఆమె, రజినీ సినిమాలో ఉందంటే.. దర్శకుడు రామ్‌కుమార్ ఏదో కొత్త మ్యాజిక్ ప్లాన్ చేశాడని, ఆమె పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని ఫ్యాన్స్ ఫిక్స్ అవుతున్నారు. మొత్తానికి 'తలైవా 173' ఇప్పుడు సౌత్ ఇండియాలోనే మోస్ట్ హైప్డ్ ప్రాజెక్ట్ గా మారింది. ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైపోయాయి. ఒకవైపు రజినీ మాస్, మరోవైపు సాయి పల్లవి క్లాస్ పెర్ఫార్మెన్స్, దానికి అనిరుధ్ బీట్స్.. ఈ కాంబినేషన్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్

# ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్..

మేకర్స్ సూపర్ ప్లాన్! చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి మూవీ పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే.




చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి మూవీ పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. కంప్లీట్ లవ్ స్టోరీతో రూపొందిన ఆ సినిమా.. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లు రాబడుతూ అదరగొడుతుందని చెప్పాలి. ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఆడియన్స్ కు సినిమా మరింత చేరువయ్యేలా మేకర్స్ సూపర్ ప్లాన్ తో సిద్ధమయ్యారు. సినిమాను ఉచితంగా చూసే అవకాశాన్ని కల్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని థియేటర్స్ లో సినిమాను ఫ్రీగా చూసేలా ఛాన్స్ ఇస్తున్నారు. అయితే ఆ అవకాశం మహిళలకు మాత్రమే ఇవ్వడం విశేషం. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు సోషల్ మీడియాలో వెల్లడించారు మేకర్స్. ఆంధ్రప్రదేశ్, సీడెడ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన కొన్ని ఫేమస్ థియేటర్లలో సినిమా ఫ్రీగా చూసే అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. థియేటర్స్ వద్దకు వెళ్లి మహిళలు ఉచితంగా టికెట్లు తీసుకోవాలని కోరారు. నవంబర్ 27 వరకు మహిళలకు ఉచిత టికెట్ ఆఫర్ ఉంటుందని తెలిపారు. అయితే టికెట్స్ ఉచితంగా లభించే థియేటర్ల వివరాలు ఇవే! విశాఖపట్నం- శ్రీ కన్య విశాఖపట్నం- జగదాంబ పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? విజయనగరం- కృష్ణ శ్రీకాకుళం- సూర్య మహల్ రాజమండ్రి- ఊర్వశి కాంప్లెక్స్ కాకినాడ- పద్మ ప్రియ కాంప్లెక్స్ ఏలూరు- అంబికా కాంప్లెక్స్ తణుకు- శ్రీ వెంకటేశ్వర విజయవాడ- స్వర్ణ కాంప్లెక్స్ మచిలీపట్నం- సిరి కృష్ణ గుంటూరు- బాలీవుడ్ ఒంగోలు- గోపి నెల్లూరు- సిరి మల్టీప్లెక్స్ కావలి- లత (రెండు షోలు) కావలి- మానస (రెండు షోలు) చిత్తూరు- గురునాథ్ తిరుపతి- జయశ్యామ్ నంద్యాల- నిధి కర్నూలు- ఆనంద్ కడప- రవి రాయచోటి- సాయి అనంతపురం- ఎస్వీ సినీ మ్యాక్స్ %ూశ్రీంశీ =ఘుం% - ఆ ద్వయానికి ఛాన్స్ ఇచ్చింది రామ్! హిందూపురం- గురునాథ్ ఇక సినిమా విషయానికొస్తే.. అఖిల్ రాజ్, తేజస్వి ప్రధాన పాత్రల్లో నటించారు. శివాజీ రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి కీలక పాత్రలు పోషించారు. సాయిలు కంభంపాటి దర్శకత్వం వహించారు. డెబ్యూ మూవీతోనే అందరినీ అలరించారు. తన మేకింగ్ తో మెప్పించారు. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. వాజిద్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేయగా, నరేష్ అడపా ఎడిటింగ్,

# అఖండ 2.. హైప్ ఎక్కించే పనుల్లో థమన్..!

తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది.



బాలకృష్ణ సినిమాలకు థమన్ మ్యూజిక్ అది రిపీటెడ్ గా కొనసాగుతుంది. తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది. ఈమధ్య కాలంలో బాలయ్య చేస్తున్న ప్రతి సినిమాకు థమనే మ్యూజిక్ ఇవ్వడం అది కూడా ది బెస్ట్ ఇవ్వడం లాంటివి జరుగుతున్నాయి. ఐతే అఖండ సినిమాతో ఈ ఇద్దరి కాంబినేషన్ కి ఒక క్రేజ్ ఏర్పడింది. ఆ సినిమాలో బిజిఎం కి ఏకంగా స్పీకర్లు బ్లాస్ట్ అయ్యాయని ఫ్యాన్స్ తెగ సంతోషపడ్డారు. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. థమన్ లీక్స్ ఫ్యాన్స్ కి ఫీస్ట్.. మేకర్స్ సూపర్ ప్లాన్! అఘోరాగా బాలయ్య పూనకాలు.. బాలకృష్ణ అఖండ 2 సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. బాలయ్య డ్యుయల్ రోల్ తో మరోసారి ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించబోతున్నాడు. ముఖ్యంగా అఘోరాగా బాలయ్య చేసే బీభత్సం ఒక రేంజ్ లో ఉండబోతుందని తెలుస్తుంది. బాలకృష్ణ సినిమా అంటే చాలు థమన్ కూడా ఊగిపోయే రేంజ్ లో మ్యూజిక్ ఇవ్వడం అలవాటు చేసుకున్నాడు. అఖండ 2 ఇంటర్వెల్ గురించి ఏం హైప్ రా బాబు అంటూ థమన్ చేసిన ఎక్స్ లో కామెంట్ నందమూరి ఫ్యాన్స్ కి సూపర్ హై ఇచ్చింది. మరి సినిమాపై థమన్ ఎక్కిస్తున్న ఈ హైప్ అంతా డబుల్ జోష్ ఇచ్చేలా సినిమా ఉంటుందేమో చూడాలి. బాలయ్య బాబు అఖండ 2 తర్వాత తన 111వ సినిమాను గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఈ సినిమా కూడా పాన్ ఇండియా రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది.

# ధనుష్‌తో 'అమరన్' రిపీట్...!



గత ఏడాది కోలీవుడ్ నుంచి వచ్చిన 'అమరన్' సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన అమరన్ సినిమాను కమల్ హాసన్ నిర్మించాడు. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించాడు. ఒక బయోపిక్ ను అది కూడా ఒక ఆర్మీ ఆఫీసర్ బయో పిక్ ను ఇంత చక్కగా, కమర్షియల్ ఎలిమెంట్స్ మరీ ఎక్కువ కాకుండా నేచురల్‌గా తీశాడు అంటూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. కేవలం తమిళ్, తెలుగు భాషల్లోనూ కాకుండా అమరన్ సినిమా అన్ని భాషల్లోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు రాజ్ కుమార్ పెరియ సామి కి వరుస ఆఫర్లు వచ్చినట్లు తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. కానీ ఆయన మాత్రం ఆచితూచి తన తదుపరి సినిమా విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఘుం% - తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. సాయి పల్లవి హీరోయిన్‌గా.. 2017లో రంగూన్ సినిమాను తీసిన రాజ్ కుమార్ పెరియసామి దాదాపు ఏడు ఏళ్ల గ్యాప్ తర్వాత 'అమరన్' సినిమాతో వచ్చాడు. తదుపరి సినిమా వెంటనే ఉంటుందని అనుకున్నప్పటికి ఆలస్యం అయింది. అమరన్ సినిమా వచ్చి ఏడాది దాటింది. అయినా ఇప్పటి వరకు ఈ దర్శకుడు కొత్త సినిమాను ప్రకటించలేదు. ఎట్టకేలకు ఈయనకు ధనుష్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఒక సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఎంపిక చేశారని తెలుస్తోంది. అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్ పెరియసామి, సాయి పల్లవి కలిసి వర్క్ చేసిన విషయం తెల్సిందే. అందుకే వీరిద్దరిది హిట్ పెయిర్‌గా ఇప్పటికే మంచి పేరు దక్కిన విషయం తెల్సిందే. ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో... అమరన్ సినిమా హిట్ నేపథ్యంలో ఆ కాంబో రిపీట్ కాబోతున్న నేపథ్యంలో సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. పైగా అమరన్ కాంబోతో హీరో ధనుష్ కలిస్తే మరింత గొప్పగా సినిమా ఉంటుంది అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. విభిన్న చిత్రాలను తీస్తున్న దర్శకుడు రాజ్ కుమార్ మరోసారి ధనుష్ కోసం ఏకంగా ఏడాది పాటు వెయిట్ చేసి మరీ ఒక మంచి కథను రెడీ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించి, వచ్చే ఏడాది ఆరంభంలోనే షూటింగ్ ప్రారంభించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ధనుష్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సినిమా కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు లేకపోలేదు అని ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? మరోసారి రౌడీ బేబీ సాంగ్ కావాలి ఒక వైపు అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్, సాయి పల్లవి కలిసి వర్క్ చేయగా, మరో వైపు మారి 2 సినిమా కోసం ధనుష్ తో కలిసి సాయి పల్లవి వర్క్ చేసిన విషయం తెల్సిందే. మారి 2 సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆ సినిమాలోని రౌడీ బేబీ పాట ఏ స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుందో తెలిసిందే. 2018లో వచ్చిన ఆ సినిమాలోని పాట ఇప్పటికీ యూట్యూబ్‌తో పాటు అన్ని చోట్ల మారుమ్రోగుతూనే ఉంది. ఆ పాటలో సాయి పల్లవి డాన్స్, ధనుష్ లుక్, అన్ని కూడా భలే సెట్ కావడంతో పాట సూపర్ హిట్ అయింది. ఇప్పుడు అలాంటిదే మరోటి పాట పడితే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మరి దర్శకుడు రాజ్ కుమార్ పెరియాసామి ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అనేది చూడాలి. ధనుష్ నేడు తేరే ఇష్క్ మే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరిన్ని సినిమాలు ఆయన నుంచి రాబోతున్నాయి. 2026 చివరి వరకు రాజ్ కుమార్ దర్శకత్వంలో ధనుష్, సాయి పల్లవిల మూవీ పూర్తి అయ్యి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..?

ఇంతకీ ఆ స్టార్ ఎవరంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ అసలైతే డైరెక్టర్ సురేందర్ రెడ్డితో ఒక సినిమా చేయాల్సి ఉంది.



కూలీ ముందు వరకు లోకేష్ కనకరాజ్ ని ఒక రేంజ్ లో ఎలివేషన్స్ ఇస్తూ వచ్చిన కోలీవుడ్ మీడియా ఆ సినిమా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో డిజప్పాయింట్ అయ్యారు. ఈ క్రమంలో లోకేష్ నెక్స్ట్ ఎవరితో చేస్తున్నాడన్న డిస్కషన్ పై కూడా రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. లోకేష్ కనకరాజ్ నెక్స్ట్ సినిమాకు ఛాన్స్ ఇచ్చే స్టార్ హీరో లేడంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఐతే ఈలోగా తమిళ్ నుంచి కాదు తెలుగు నుంచి ఒక స్టార్ హీరో లోకేష్ కనకరాజ్ కు ఛాన్స్ ఇస్తున్నాడన్న న్యూస్ వచ్చింది. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. లోకేష్ కనకరాజ్ తో పవన్ కళ్యాణ్ సినిమా.. ఇంతకీ ఆ స్టార్ ఎవరంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ అసలైతే డైరెక్టర్ సురేందర్ రెడ్డితో ఒక సినిమా చేయాల్సి ఉంది. ఎస్.ఆర్.టి ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నిర్మిస్తారని తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏమో కానీ లోకేష్ కనకరాజ్ తో పవన్ కళ్యాణ్ సినిమా అంటూ ఒక ప్రచారం జరుగుతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పవన్ కళ్యాణ్, లోకేష్ కాంబో సినిమాకు ప్రయత్నాలు చేస్తున్నారట. ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! లోకేష్ చెప్పిన కథ నచ్చడంతో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ప్రొసీడ్ అవ్వమని అన్నారట. ఇక పవర్ స్టార్ కి వినిపించడం ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకోవడం ఒక్కటే మిగిలింది. పాలిటిక్స్, సినిమాలు రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ పవన్ కళ్యాణ్ బిజీ బిజీగా ఉంటున్నారు. ఉస్తాద్ తర్వాత స్టార్ డైరెక్టర్ తోనే పవన్ సినిమా ఉంటుందని తెలుస్తుండగా అది లోకేష్ కనకరాజ్ తోనే అని కొందరు అంటున్నారు. ఎన్టీఆర్, చరణ్ తో కూడా ఛాన్స్.. లోకేష్ అంతకుముందు ప్రభాస్ తో సినిమా చేయడం ఇంట్రెస్ట్ గా ఉందని అన్నాడు. అంతేకాదు ఎన్టీఆర్, చరణ్ తో కూడా ఛాన్స్ వస్తే సినిమా చేస్తా అన్నాడు. ఐతే ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాకు రెడీ అవుతున్నాడట. పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ కాంబినేషన్ కుదిరితే మాత్రం తప్పకుండా ఫ్యాన్స్ కి మరో విక్రం లాంటి సినిమా ఎక్స్ పెక్ట్ చేస్తారని చెప్పొచ్చు. ఆ ద్వయానికి ఛాన్స్ ఇచ్చింది రామ్! సుజీత్ ఓజీతో పవర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ హ్యాపీగా ఉండగా లోకేష్ కి పవర్ స్టార్ ఛాన్స్ ఇస్తే మరో విక్రం సినిమా ఈసారి దానికి మించి సినిమా చేసే ప్లాన్ ఉంటుందని అంటున్నారు. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందా లేదా అన్నది చూడాలి. కూలీ తర్వాత అమీర్ ఖాన్ తో సినిమా చేయాల్సిన లోకేష్ ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో నెక్స్ట్ సినిమా హీరో వేటలో ఉన్నాడు. ఇక మరోపక్క అతను లీడ్ రోల్ లో ఒక సినిమా చేస్తున్నాడు లోకేష్. ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యాక తన డైరెక్షన్ లో సినిమా మొదలు పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710